

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

స్వయం శక్తితో రక్షణ



సంపుటి : 14 | సంచిక : 137 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 17-05-2026 | పేజీలు : 12 | వెల : 03/-


# కర్నూలులో రూ.1.50 కోట్లతో అత్యాధునిక 'తలసేమియా కేంద్రం'

- టి.జి.వి భవన్ నిర్మాణానికి రూ.1 కోటి విరాళం ప్రకటించిన మంత్రి టి.జి.భరత్
- రెడ్ క్రాస్ సొసైటీకి రూ.25 లక్షల చెక్కు అందజేత
- క్యాన్సర్ ఆసుపత్రికి రూ.9 లక్షల ఎంపీ నిధులు -బస్తిపాటి నాగరాజు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగర అభివృద్ధి, ప్రజా సేవలో తమ కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త స్పష్టం చేశారు. శనివారం ఉదయం కర్నూలు బ్లడ్ బ్యాంక్ ఆవరణలో దాదాపు రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన 'టి.జి. వెంకటేష్ భవన్' (తలసేమియా రక్త మార్పిడి కేంద్రం) నిర్మాణానికి మంత్రి టి.జి.భరత్, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు సంయుక్తంగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ: మంత్రి టి.జి.భరత్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గెలుపోటములతో సంబంధం లేకుండా కర్నూలు అభివృద్ధికి తమ కుటుంబం నిరంతరం శ్రమిస్తుందన్నారు. తమ తండ్రి, మాజీ ఎంపీ టి.జి.వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ తలసేమియా కేంద్రానికి టి.జి.వి గ్రూప్ తరపున రూ.1 కోటి విరాళం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.25 లక్షల చెక్కును రెడ్ క్రాస్ సొసైటీకి అందజేశారు. భవన నిర్మాణాన్ని మూడు నెలల్లోగా పూర్తి చేయాలని నిర్వాహకులను కోరారు.సొంత నిధులతో కర్నూలు సర్వజన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో మారుస్తున్నామని, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో రూ.60 కోట్లతో 'నాలెడ్జ్ సెంటర్' భవనాన్ని నిర్మిస్తున్నామని మంత్రి వివరించారు. నిస్వార్థంగా సేవ చేస్తున్న రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గోవింద్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.మూడు రాష్ట్రాల రోగులకు వరం: ఎంపీ బస్తిపాటి నాగరాజు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా కర్నూలులో 20 పడకల

వివరాలు 6 లో ...

## భూముల వ్యవహారంపై స్పష్టత తీసుకురండి



పట్టణంలోని ఆటోనగర్ భూముల వ్యవహారా నికి సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేసి స్పష్టత తీసుకురావాలని కలెక్టర్ రాజకుమారి సంబంధిత తౌధికారులను ఆదేశించారు. శనివారం ఆమె తమ ఛాంబర్‌లో ఆటోనగర్ భూముల విషయంపై సమీక్ష నిర్వ హించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆటోనగర్‌కు సంబంధించిన భూముల మొత్తం విస్తీర్ణం, ప్లాట్ల కేటాయింపులు, యాజమాన్య హక్కులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించి స్పష్టమైన నివేదికలు సమర్పించాలన్నారు.

## పంట మార్పిడి జరిగేనా



జిల్లావ్యాప్తంగా పంటల మార్పిడి జరగకపోవడంతో రానున్న రోజుల్లో ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. జిల్లాలో పప్పు దినుసులు, ఉద్యాన పంటలు, కూరగాయల సాగు ఏటేటా తగ్గిపోతుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. రానున్న రోజుల్లో ఆహార పదార్థాలకు తీవ్రకొరత వాటిల్లే ప్రమాదముంది. పంటల మార్పిడిపై జిల్లా రైతాంగానికి వ్యవసాయశాఖ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా ఆచరణలో అమలు కావడం లేదు. రైతులు అధిక శాతం వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపుతున్న కారణంగా తీవ్ర కొరత ఏర్పడే అవకాశం కనిపిస్తోంది.ఇటీవల రైతు కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి పంటల మార్పిడి అత్యవసరమని నివేదిక సమర్పించింది. ప్రతీ వానాకాలం సీజన్‌లో వరి, పత్తి పంటలు అత్యధికంగా సాగవుతుండగా యాసంగిలో సైతం వరి అత్యధికంగా సాగవుతోంది.

## లో వోల్టేజీ సమస్య

**-సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు**



కాగజ్‌నగర్ మండలంలో లోవోల్టేజీ సమస్యను తీర్చేందుకు కొత్తగా మూడు 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్టు సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీవీష్ బాబు తెలిపారు. కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు. కాగజ్‌నగర్ మండలంలో లోవోల్టేజీ సమస్యను తీర్చేందుకు కొత్తగా మూడు 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్టు సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీవీష్ బాబు తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీముబాకర్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అంకుసాపూర్, బోడెపల్లి, కాగజ్‌నగర్ కాపువాడలో సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. అలాగే రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇందుకు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

## తుడాలో 'అవినీతి' పుట్టలు బద్దలు



తిరుపతి(టీటీడీ), మే 15 తుడాలో ప్రతి విభాగంపై ఏసీబీ పరిశీలన నెల రోజుల్లో పూర్తికి విచారణ వేగవంతం.వైసీపీ హయాంలో తుడాలో జరిగిన అవినీతి పుట్టలు బద్దలవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం తుడాలో జరిగిన అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ విచారణ నిర్వహించగా ఇప్పుడు ఏసీబీ అధికారులు అక్కడ జరిగిన అడ్డగోలు వ్యవహారాలపై లోతుగా విచారణ చేస్తున్నారు. ప్రతి విభాగంలో జరిగిన లావాదేవీలు, పనులపై పరిశీలన ముమ్మరం చేశారు. నెల రోజుల వ్యవధిలో విచారణను పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో వైసీపీ హయాంలో రూ.702 కోట్లకు పైగా విలువైన సుమారు 845 పనులకు టెండర్లు పిలిచారు. ఇందులో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు కూటమి ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో అయితే మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

## అందుబాటులోకి ఆర్టీసీ టూరిజం




తిరుపతి: పర్యాటక అభివృద్ధి సంస్థ తరహాలో ఏపీ పీటీడీ టూరిజం త్వరలో అందుబాటులోకి రానుంది. రెండురోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీసీ ద్వారా టూరిజం అమలు చేయాలని ప్రకటించారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణానికి భరోసా ఉంటుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు తిరుపతి జిల్లాతోపాటు పొరుగు జిల్లాలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలు, విశేష సందర్శక ప్రాంతాలు, కేంద్రాలను గుర్తించి రూట్‌మ్యాపను సిద్ధం చేశారు.పర్యాటకులలో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ఆయా దేవాలయాల విశిష్టత, సందర్శకప్రాంతాల ప్రాముఖ్యతను కూడా తెలియజేస్తూ పెద్ద పెద్ద సూచికబోర్డుల ఏర్పాటుకు ప్రతిపాదించారు. రిలీజియస్ అండ్ పిలిగ్రిమైజ్, ఎకో, హెరిటేజ్ టూరిజంగా విభజించారు. ఏ రకపు బస్సులను, ఏ సమయంలో నడపాలన్న అంశాలపై చర్చించారు. చార్జీలు, టిక్కెట్ బుకింగ్, సిబ్బంది కేటాయింపులపై కూడా ఒక నిర్ణయానికి వచ్చారు. ఇలా తిరుపతి కేంద్రంగా నలుదిశలా ఆర్టీసీ ఆధ్వర్యంలో టూరిజం డెవెలప్మెంట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి.

# 65 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

**జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు**



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 16 :**

బండి ఆత్మకూరులో 11 లక్షల విలువచేసే 65 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు ప్రకటించారు. శనివారం బండి ఆత్మకూరులో జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఓంకార ఫర్టిలైజర్స్ దుకాణంలో సరైన ధ్రువపత్రాలను సమర్పించని కారణంగా ఎరువులమ్మకాలను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అకస్మిక తనిఖీలో భాగంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్కులు రసీదులు నిల్వలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజను ప్రారంభం కాకముందే సాగు లేని సమయంలో నిబంధనలకు విరుద్ధంగా యూరియాను అధికంగా విక్రయించిన మూడు దుకాణాల లైసెన్సులను ఇదివరకే 15 రోజులపాటు సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతుల అవసరాల మేరకు యూరియా, డిఏపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళనతో ముందస్తుగా ఎరువులు కొని నిలువ ఉంచుకోవద్దని సూచించారు. రైతులు రసాయనక ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం దెబ్బతిని భూమిలో సూక్ష్మ పోషకాలు, సేంద్రియ కర్బనం, తక్కువగా ఉన్నదని అన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం చేసి జీవన ఎరువులు, పచ్చిరొట్ట, ఎరువులు అయినటువంటి జీలుగ, జనుము పంటలు వరి పంటకు ముందు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నానో డీఏపీ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ బడిలో చేర్పించండి

**పాణ్యం మే 16 పల్లె వెలుగు :**



పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి ప్రభుత్వ బడి బలోపేతానికి తల్లిదండ్రులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ కోటయ్య, ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండలం పరిధిలోని సుబ్బరాయుడు కొత్తూరు గ్రామంలో బడి ఈడు పిల్లలు ఉన్న తల్లిదండ్రుల ఇంటి వద్దకు వారు వెళ్లి పాఠశాల వరకు బడి పిలుస్తుంది కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు కోరారు. ప్రభుత్వం పిల్లల కోసం ఉచితంగా,బ్యాగు పుస్తకాలు,నోటు పుస్తకాలు బట్టలు, బూట్లు వంటివి ఉచితంగా ఇస్తుందన్నారు. అంతేకాక ప్రభుత్వ పాఠశాల ల లో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు అందిస్తున్నారన్నారు. అలాగే ఇంటింటికి తిరిగి పిల్లలను పాఠశాలలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి నాయక్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండాలి

**పాడేరు, మే 16**



మోదకొండమ్మ ఉత్సవాల నేపథ్యంలో అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి ఆదేశించారు. రూట్ మ్యాప్ చూపిస్తూ సూచనలిస్తున్న కలెక్టర్ నిషాంతి, ఎస్పీ అమిత్‌బర్దార్.

మోదకొండమ్మ ఉత్సవాల నేపథ్యంలో అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి ఆదేశించారు. మోదకొండమ్మ ఆలయ ఆవరణలో శనివారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని, ఆదివారం ఆరు గంటలకు ఉత్సవాల ఊరేగింపు ప్రారంభమవుతుందన్నారు. యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసిందన్నారు. ఎటువంటి సమస్యలు, శాంతిభద్రతల ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. భారీ వాహనాలు, ఇతర వాహన రాకపోకల నియంత్రణకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను ఆమె పరిశీలించి, పలు సూచనలు చేశారు. పట్టణంలో కంట్రోల్ రూమ్‌లు, సీసీ కెమెరాలతో నిఘా పెట్టామని, ఊరేగింపులో జనసమూహాలను నియంత్రించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. మూడు రోజులు నిరంతర వైద్య సేవలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య పనులు జరుగుతాయన్నారు.

# నంద్యాల జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాలలో

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ







**ప్రజలలో పరిశుభ్రతపై చైతన్యం తీసుకువచ్చేలా పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలి. -మన ఇంటి లాగే మనం పనిచేసే చోట పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవాలి. -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి 3 శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఏర్పాటు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క పిలుపుమేరకు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లు పోలీస్ కార్యాలయాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి గౌరవ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఉత్తర్వులతో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు పరిశుభమైన,ఆరోగ్యకరమైన వాతావరనన్నీ ఏర్పాటు చెయ్యడమే లక్షంగా నేడు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లు పోలీస్ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని డి సి ఆర్ బి, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ , ఫ్యాక్షన్ జోన్ కార్యాలయాలు, సాయుధ బలగాల కార్యాలయాలు, మోటార్ వెహికల్ కార్యాలయం, మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు పోలీస్ కార్యాలయాలలో జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ కార్యాలయాలు మరియు చుట్టు పక్కల ప్రాంగణాలను సమగ్రంగా పరిశుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా మొక్కలను నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధులు నిర్వహించే చోట వాతావరణాన్ని పరి శుభ్రంగా ఉంచుకోవడం సిబ్బంది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా పనిచేసే చోటా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలని తద్వారా అనారోగ్య సమస్యలు విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా ఉంటాయని, ప్రజలలో పరిశుభ్రతపై చైతన్యం తీసుకొని రావడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు.

# దళితుల సాగు భూములకు అటవీ శాఖ ఆటంకాలు తొలగించాలి.

## సిపిఐ. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

**నంద్యాల జిల్లా అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ డి ఎఫ్ ఓ చైతన్యకుమార్ రెడ్డికి వినతి పత్రం.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**





మహానంది మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని పుట్టుపల్లి మజరా గ్రామానికి చెందిన 32 దళిత కుటుంబాలు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములపై అటవీ శాఖ అధికారులు సాగిస్తున్న వేధింపులను వెంటనే నిలువరించాలని, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు.

నంద్యాల జిల్లా మహానంది మండలం పుట్టుపల్లికి చెందిన 32 పేద దళిత కుటుంబాలు గత 32 ఏళ్లుగా కృష్ణనంది దేవస్థానం సమీపంలోని తెలుగు గంగ ప్రధాన కాలువ వద్ద గల సర్వే నెంబర్లు 681, 797, 798, 799, 800, 809, 810 లలో ఉన్న సుమారు 87.31 ఎకరాల బంజరు భూమిని సాగు చేసుకుంటున్నారని 1992 నుండి ఆ భూమిలో అరటి పంట పండించుకుంటూ జీవనం సాగిస్తు న్నారని, ఆ భూమి తప్ప వారికి మరో జీవనాధారం లేదని ఈ భూమిపై గతంలోనే అనేక అధికారిక ఉత్త ర్వులు వెలువడ్డాయని, అక్టోబర్ 24, 1995న అప్పటి మహా నంది తహశీల్దారు ఈ భూమిని పేద దళితులకు రైతువారీ పట్టాలుగా ఇవ్వవచ్చని జిల్లా కలెక్టరుకు నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 22, 1996న నంద్యాల సబ్ కలెక్టరు ఆర్సీబీ/2760/95 ఈ భూమిని జేఎఫ్ఎం పథకం కింద దళితులకు కేటాయించాలని డివిజనల్ ఫారెస్ట్ అధికారిని ఆదేశించారని తెలిపారు. అనంతరం నవంబర్ 25, 1997న వీఏవో పోలీసులు, ఫారెస్టు అధికారులు సంయుక్తంగా నిర్వహించిన పంచనామాలో ఈ భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం రెవెన్యూ భూమి గానే ఉన్నట్లు, జీవోఎంఎస్ నెం.278 ప్రకారం ఫారెస్టు శాఖకు బదిలీ అయినట్లు ఎలాంటి రికార్డులు లేవని స్పష్టంగా తెలిపారన్నారు. అప్పట్లో అనంతపురం ఎమ్మెల్యే కె.రామకృష్ణ సైతం సెప్టెంబర్ 18, 1997న అప్పటి రెవెన్యూ శాఖా మంత్రి దేవేందర్ గౌడ్ కు ఈ సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారన్నారు. దళితులపై అటవీ శాఖ బనాయించిన అక్రమ కేసులను సీసీ నెం. 253/98 నంద్యాల జేఎంఎఫ్సీ కోర్టు జనవరి 23, 2002న కొట్టివేస్తూ తీర్పుని చ్చిందని, అక్టోబర్ 16, 2008న మరో కేసులో సీసీ నెం.537 దళితులకు అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ, గత మే 4వ తేదీన ఫారెస్టు అధికారులు గ్రామంలో దండోరా వేయించి, అరటి పంటను ధ్వంసం చేస్తామని, పొలాలను ఖాళీ చేయాలని బెదిరించడం దారుణమన్నారు. అధికారుల దుందుడుకు చర్యలతో పేదలు భయాందోళనలకు గురవుతు న్నారని, వెంటనే అటవీ అధికారులు స్పందించి 87.31 ఎకరాల భూమి రెవెన్యూ ప్రభుత్వ భూమిగా గుర్తించి వారికి అడ్డగులు సృష్టించకుండా అటవీ అధికారులు చొరవ చూపాలని కోరారుఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సీపీఐ మహానంది మండల కార్యదర్శి ఆర్.సామేలు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు పి మురళీధర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మహానంది మండల కార్యదర్శి బి లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు బుక్కాపురం రాజా, పుట్టుపల్లి గ్రామ దళిత బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# సెలవుల కంటే ముందే కళాశాలలో చేరిన విద్యార్థి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 16 :**



సెలవులు ఇంకా 15 రోజులు ఉన్నప్పటికీ ముందుగానే ఓ విద్యార్థి కళాశాలలో చేరి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. బండి ఆత్మకూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ లో చేరాలని కళాశాల లెక్చరర్లు వారం రోజుల నుండి గ్రామాలలో విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టి ఉన్నారు. కాకనూరు గ్రామంలో కొద్దిరోజుల క్రితమే కళాశాల లెక్చరర్లు రఘునాథరెడ్డి, జయమ్మ,నజీరుద్దీన్,సురేష్, శివరామకృష్ణ చారి, బాబా ఫక్రుద్దీన్,ప్రసాద్ లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాకనూరు గ్రామానికి చెందిన జి ఎల్లయ్య అనే విద్యార్థి ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షలలో 381 మార్కులు సాధించాడు. శనివారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి తాను కాలేజీలో చేరెందుకు వచ్చానని చెప్పాడు. అప్పటికప్పుడే కామర్స్ లెక్చరర్ ప్రసాద్ దరఖాస్తును పూర్తి చేసి ఇచ్చారు. సదరు అడ్మిషన్ దరఖాస్తును జూనియర్ అసిస్టెంట్ ఎం రవి ప్రకాష్ కు ఎల్లయ్య సమర్పించారు. సెలవు రోజుల కంటే ముందే విద్యార్థి కళాశాలలో చేరడం పట్ల లెక్చరర్లు ఎల్లయ్యను అభినందించారు. ఎల్లయ్యను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ జూనియర్ ప్రభుత్వ కళాశాలలో చేరాలని లెక్చరర్లు విజ్ఞప్తి చేశారు.

# యోగ సాధన చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది





- యోగ సంఘం చేస్తున్న సేవలు అభినందనీయం
- చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేసిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు

**కర్నూలు ప్రతినిధి. మే 16**

క్రమం తప్పకుండా చిన్నారులు ప్రతిరోజు యోగ సాధన చేస్తే ఏకాగ్రత పెరిగి చదువులో రాణించవచ్చని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అన్నారు. శనివారం శాప్,కేఎంసి ఆధ్వర్యంలో నగరంలోని ఔట్ డోర్ స్టేడియం నందు వేసవి యోగ శిక్షణ శిబిరాలలో పాల్గొన్న విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐ.వి సుబ్బారావు మాట్లాడుతూ దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరూ యోగ సాధన వైపు అడుగులు వేయాలని అన్నారు.యోగేంద్ర ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని సూచనలు చేశారు. వేసవి క్రీడా శిబిరాల్లో పాల్గొన్న చిన్నారులకు ప్రత్యేకంగా కర్నూలు జిల్లా యోగా సంఘం 30 రోజులపాటు పౌష్టిక ఆహారాన్ని అందజేయడం అభినందనీయం అన్నారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండప్ప మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనం కోసం యోగా, మెడిటేషన్ వంటివి తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ సమితి సభ్యులు నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్,రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, శిక్షకులు మునిస్వామి,విజయ్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు దౌలత్ భాషా, చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ వజ్రపహార్ లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ







మాదకద్రవ్యాల నియంత్రణకు మరియు ప్రజల భద్రత, రక్షణ ధ్యేయం. అనుమానాస్పద ప్రదేశాల తనిఖీలు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమాన.. నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా... చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రత వాతావరణాన్ని బలపరచాలని,ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా మరియు మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా లోని అన్నీ సబ్ డివిజన్ పోలీసు అధికారుల సూచనలతో నేటి ఉదయం తెల్లవారుజామున నంద్యాల పట్టణం 2 టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని విశ్వనగర్ , ఆత్మకూర్ సబ్ డివిజన్ లోని ముచ్చుమర్రి,కొత్తపల్లి, బ్రాహ్మణకొట్కూరు , ఆళ్లగడ్డ టౌన్ పోలీసు స్టేషన్ , డోన్ సబ్ డివిజన్ పరిదిలోని ఎన్.రాచర్ల మొదలగు పోలీసు స్టేషన్ ల పరిధిలలో సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో ఆపరేషన్ వజ్రపహర్ కార్యక్రమంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో భాగంగా అక్రమమధ్యం,సరైన దృవపత్రాలు లేని వాహనాలు స్వాదినం చేసుకొని జరిమాన విదించడం జరిగింది.మరియు అనుమానాస్పద ప్రదేశాలు తనిఖీలు నిర్వహించడంతో పాటు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. అంతేకాక మాదకద్రవ్యాలు రవాణా మరియు విక్రయం, వినియోగించిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని తెలియజేయడం జరిగింది. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత, రోడ్డు ప్రమాదాల,సి సి కెమెరాలు ఏర్పాటు, బాల్యవివాహాలు, కొత్త చట్టాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతోపాటు గ్రామాలలో ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారి దృష్టికి తీసుకొని రావాలని చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అత్యవసరపరిస్థిలలో 100,112 టోల్ ఫ్రీ నెంబర్ లకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలను పడేయవద్దు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 16 :**

ప్లాస్టిక్ వ్యర్థాలను పడేయవద్దని స్పెషల్ ఆఫీసర్ అన్నం పురుషోత్తం ప్రజలకు సూచించారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలో చేపట్టారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడంటే అక్కడ పడేయడం వల్ల మూగజీవాలు వాటిని తిని మృత్యువాత పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామంలోని దుకాణం దారుల అందరి దగ్గరికి వెళ్లి వారికి అవగాహన కల్పించారు. నీళ్ల ప్యాకెట్లను బయట పడేయకుండా అంగళ్ళ వద్దనే ప్రత్యేకంగా బడ్జెట్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రజలు కూడా వ్యర్థాలను పడేయకుండా గ్రామపంచాయతీ సరఫరా చేసిన బడ్జెట్లో వేసుకొని హరిత రాయబారులు గ్రామాలకు వచ్చినప్పుడు వాటిలో పడేయాలని అన్నారు. గ్రామంలోని సచివాలయం వద్ద ఉన్న నీటి తొట్టిని పరిశీలించారు. అప్పటికప్పుడు తొట్టిని పరిశుభ్రం చేయించి నీటితో నింపివేశారు. నీటి తొట్లను శుభ్రం చేసి నీటితో నింపి మూగజీవాల దాహార్తి తీర్చే విధంగా కార్యదర్శులు పనిచేయాలని సూచించారు. అనంతరం గ్రామంలోని శిల్పానగర్లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు అన్న విషయాన్ని గుర్తించారు. కాలనీలో గతంలో ఉన్న ఒక బోరు లో నీరు చెడిపోవడం వల్ల వైద్యశాఖ అధికారుల సూచన మేరకు బోరును మూయించి వేయడం జరిగిందన్నారు. రెండు నెలల క్రితమే ఇదే ప్రాంతంలో అదనంగా బోరు వేయడం జరిగిందని, బోరుకు హ్యాండిల్ ఏర్పాటు చేయడంలో జాప్యం జరిగిందని అన్నారు. రెండు మూడు రోజుల్లోనే బోరుకు హ్యాండిల్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం పంచాయతీ కార్యదర్శి శేషు కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పంచలింగాల టోల్‌గేట్ వద్ద బ్లాక్ స్పాట్స్ పరిశీలన యాత్ర బస్సు ప్రారంభం







**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూలు జిల్లా పంచలింగాల టోల్‌గేట్ వద్ద నిర్వహించిన బ్లాక్ స్పాట్స్ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. సిరి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ స్పాట్స్ పరిశీలన యాత్ర బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పంచలింగాల టోల్‌గేట్ పరిసర ప్రాంతాల్లో గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను పరిశీలించి, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులకు మరియు హైవే అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలకు కారణమ య్యే అంశాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ నియంత్రణ చర్యలు, సరైనలైటింగ్ రహదారి గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కాకినాడ జిల్లాలో జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాదే

వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు విమర్శ.

**ఆదోని ( పల్లె వెలుగు ) :**



రాష్ట్రంలో కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం చీడిక గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు 6 మంది ప్రమాదంలో మరణించారని ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదేనని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కే లింగన్న, సిఐటియు ఆదోని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ గోపాల్, బి తిప్పన్న విమర్శించారు. ఈరోజు సిఐటియు కార్యాలయంలో వారితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ఈ మధ్యకాలంలో తెచ్చిన ఫేస్ యాప్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని, పని ప్రదేశంలో హాజరు వేసే సమయంలో నెట్వర్క్ సరిగా రాక నెట్వర్క్ కోసం కూలీలు బ్రిడ్జి పైకి వెళ్లడంతో అటు నుంచి వేగంగా వస్తున్న లారీ కూలీల పైకి దూసుకెల్లడంతో ఈ ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలని తక్షణమే ఆ కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్రేషియా చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఉద్యోగస్తులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రజలకు మంచి సేవలు అందించాలి

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



నంద్యాల జిల్లా గడివేముల మండలం మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగస్తులకు విధి నిర్వహణలో మానసిక ఒత్తిడి లకు గురి కాకుండా ఇది నిర్వాహణలో ప్రజలకు మంచి సేవ అందించేందుకు ఉద్యోగస్తులు ఆరోగ్యం కూడా ఒక భాగమే మనం బాగుంటే వారికి మంచి సేవ అందిస్తే ప్రజలకు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రజలకు మంచి సేవ అందించాలి శనివారము మండల ప్రత్యేక అధికారి మహబూబ్ బాష మరియు మండల పరిపాల అధికారి బి చంద్రశేఖరు, మండల జెఎస్డబ్ల్యు ఆధ్వర్యంలోఉదయము 10 గంటలకు ఫిజియో థెరపీ గురించిమెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది సదర్ క్యాంపునకు డాక్టర్ బి రమేష్, ఎస్ సంతోష్ కుమార్ వారు ఫిజియో థెరపీ పై మండలంలోని ఉద్యోగస్తులందరికీ పంచాయతీ కార్యదర్శులకు, ఏఎన్ఎం లకు హాజరు కార్యక్రమంలో ఉదయం వ్యాయామము కార్యక్రమం ఆహారం అలవాట్లు , శారీరిక మానసికృతం పలు చనలు ఇవ్వడం జరిగినది ,సదరు కార్యక్రమంనకు మండల తాసిల్దార్ శ్రీ వెంకటరమణ ఎస్ జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారి వై వీరశేఖర్ సదరు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# ఆపరేషన్ "వజ్రప్రహార్"

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం.





పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.

కర్నూలు తాలుకా పియస్ పరిధిలోని అంబేద్కర్ నగర్, వెంకన్న బావి, దిన్నే దేవరపాడు ప్రాంతాల్లో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్. జిల్లాలో మాదకద్రవ్యాల నియం త్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్ర మం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ పర్యవేక్ష ణలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్యర్యంలో జిల్లాలో మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వ హించారు. ఈ సంధర్భంగా శనివారం కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరి ధిలోని అంబేద్కర్ నగర్, వెంకన్న బావి, దిన్నేదేవరపాడు ప్రాంతాల్లో పోలీసు బృందాలు తనిఖీలు చేప ట్టారు. గతం లో గంజాయి మరి యు ఇతర నేరాలలో పట్టుబడిన నిందితుల ఇళ్లు,అద్దె ఇళ్లు, మరి యు ఖాళీగా ఉన్న భవనాల్లో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో 77 మంది పోలీసు అధి కారులు ,సిబ్బంది పాల్గొన్నారు. 550 ఇళ్ళను , 18 వాహనాలను తనిఖీ చేశారు. రౌడీ షీటర్లను సస్పెక్ట్ లను విచారించారు. మాద కద్రవ్యాల విని యోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగా హన కల్పించారు. గంజాయి మరి యు ఇతర మాదకద్రవ్యాల విని యోగం యువత భవిష్యత్తును నాశ నంచేస్తుందని,కుటుంబ వ్యవ స్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజా యి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీ సులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధి కారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు.సమా జాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొ న్నారు. మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరం తరం కొనసాగుతాయని పోలీసు అధి కారులు తెలిపారు.ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొ న్నారు. ఈ ఆపరేషన్‌లో కర్నూలు ఇన్-ఛార్జ్ డీఎస్పీ ఉపేంద్రబాబు, కర్నూ లు తాలుకా సిఐ తేజామూర్తి, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, కర్నూలు వన్ టౌన్ సీఐ మారుతీ శంకర్, కర్నూలు టు టౌన్ సిఐ శ్రీధర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరగట్టులో అమావాస్య పూజలు





హోళగుంద పల్లె వెలుగు మే 16

జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దేవరగట్టులో అమావాస్య సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం, బిల్వ అర్చన, బండారు అర్చన నిర్వహించగా, అమ్మవారికి కుంకుమ అర్చన, ఆకు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామి ప్రత్యేక పూజలు చేశారు. మెట్లకు చిన్నారులకు కుంకుమ, బండారు అట్టిస్తూ గిరి పైకి ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసి ప్రసాద వితరణ చేశారు. అమావాస్య సందర్భంగా దేవరగట్టు ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది.

# గ్రామాల్లో గ్రూపు రాజకీయాలు వద్దు -ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం







స్థానిక ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరేయడమే ధ్యేయం కావాలి

కార్యకర్తలకు అండగా ఉంటా.. ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలి

డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి

పల్లె వెలుగు - ప్యాపిలి

గ్రామాల్లో గ్రూపు రాజకీయాలను పక్కనబెట్టి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలంతా కలిసికట్టుగా కృషి చేయాలని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ప్యాపిలి పట్టణంలోడీసీఎం ఎస్ చైర్మన్ వై నాగేశ్వరావు యాదవ్ తో పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించడంతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్లాస్టిక్ రహిత రాష్ట్రం అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్థానిక ఎన్నికల్లో సమిష్టి వ్యూహంతో ముందుకెళ్లాలి ఈ సందర్భంగా జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న చిన్న చిన్న విభేదాలను, గ్రూపులను పూర్తిగా పక్కనబెట్టి, పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. "పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో, ఐక్యమత్యంతో ముందుకెళ్లాలి. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ టీడీపీ జెండా ఎగిరేలా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా వ్యూహాత్మకంగా ముందుకు సాగాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే మన మొదటి లక్ష్యం. రాత్రింబగళ్లు కష్టపడిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటామన్నారు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, పార్టీ కోసం ప్రాణప్రదంగా పనిచేసే వారికి స్థానిక ఎన్నికల్లోనూ, భవిష్యత్తులోనూ తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తుందని కోట్ల భరోసా ఇచ్చారు. ప్లాస్టిక్ రహిత సమాజంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ను అందించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానేయాలని ఎమ్మెల్యే కోట్ల పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, ప్రజలంతా స్వచ్ఛందంగా స్వచ్ఛాంధ్రలో భాగస్వాములు కావాలన్నారు. చెత్త వర్గీకరణపై ఎమ్మెల్యే సూచనలు: ఆకుపచ్చ డస్ట్‌బిన్: తడి చెత్త కోసం నీలం డస్ట్‌బిన్: పొడి చెత్త కోసం ఎరుపు డస్ట్‌బిన్: శానిటరీ వ్యర్థాల కోసం నలుపు డస్ట్‌బిన్: ప్రమాదకర ఈ-వ్యర్థాల కోసం ఇళ్లలోనే చెత్తను ఈ విధంగా వర్గీకరించి మున్సిపల్ సిబ్బందికి అందించడం ద్వారా 90 శాతం కాలుష్యాన్ని అరికట్టవచ్చని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. అర్జీల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి ఆదేశం అనంతరం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో తాగునీరు, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, వైద్య సదుపాయాలపై ప్రజల నుండి వచ్చిన అనేక వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. వీటిపై తక్షణమే స్పందించిన ఆయన, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, లక్క సాగరం లక్ష్మిరెడ్డి,ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, రమేష్ రెడ్డి, ఖాజాపీర్,రాజా నారాయణ మూర్తి, అంకిరెడ్డి సుదర్శన్, మధు,రాంమోహన్, ప్రసాద్ రెడ్డి,మధు,రామకృష్ణ,నాగేంద్ర బట్ట సత్యం,రాజశేఖర్, రాంబాబు,రామాంజినేయులు,రమేష్ గౌడ్,ఎస్ కే వలి,కె వెంకటేష్,బర్మా శ్రీధర్, కృష్ణయ్య,ఖాంతా రావు,నేరెడుచర్ల వెంకటేష్,సుబ్బారెడ్డి, దామోదర్, కేసి మద్దిలేటి,దస్తగిరి,శివ, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# నేడు "తాలీమ్-ఏ-హునర్" పథకం అడ్మిషన్లకు ప్రవేశపరీక్ష

మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్య

పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం

అభ్యర్థులకు "ఆల్ ది బెస్ట్" చెప్పిన మంత్రి ఫరూక్



అమరావతి, మే16. పల్లె వెలుగు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు ద్వారా "తాలీమ్-ఏ-హునర్" పథకం కింద ప్రతిభావంతులైన పేద ముస్లిం విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్య అడ్మిషన్ల కోసం ఈనెల 17 వ తేదీ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది అందరూ అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పగడ్బందీగా పరీక్షను నిర్వహించాలని శనివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఆదేశించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిపిఎల్ ) ముస్లిం కుటుంబాలలోని పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన విద్యార్థులకు రాష్ట్రం లోని అగ్రశ్రేణి కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందేనని ఫరూక్ పేర్కొన్నారు. ప్రతిభావంతులైన అర్హులను ఎంపిక చేసేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ, అవకతవకలు లేకుండా, ఎలాంటి ఫిర్యాదులు లేకుండా, పరీక్షను నిష్పక్షపాతంగా, విజయవంతంగా జరిగేలా చూడాలని అధికార యంత్రంగాన్ని మంత్రి ఆదేశించారు.ప్రవేశ పరీక్ష నిర్వహణ విషయంలో సిబ్బందిలో ఎవరైనా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే, క్రమశిక్షణా చర్యలతో పాటు క్రిమినల్ ప్రాసిక్యూషన్ కూడా ఎదుర్కోవలసి వస్తుందని మంత్రి ఫరూక్ హెచ్చరించారు. పేద ముస్లిం కుటుంబాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి ఇంటర్ రెసిడెన్షియల్ విద్యను అందించడం ద్వారా నీట్, ఐఐటీ, జేఈఈ, ఎంసెట్ తదితర పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చేయవచ్చునని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. తద్వారా పేద,మధ్య తరగతి ముస్లిం కుటుంబాలలోని విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉన్నత విద్యారంగంలోని వివిధ విభాగాల్లో శాస్త్రవేత్తలుగా, వివిధ విభాగాల్లో పలు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందేలా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఫరూక్ కోరారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ప్రవేశ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను అత్యంత సమర్థవంతంగా చేసి పర్యవేక్షించాలని మంత్రి ఫరూక్ కోరారు. పరీక్ష రాసే అభ్యర్థులకు "అల్ ది బెస్ట్" చెప్పారు."తాలీమ్-ఏ-హునర్" పథకాన్ని రూపొందించి అమలుచేయుటకు ముందుకు వచ్చిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ను మంత్రి ఫరూక్ అభినందించారు.

# బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తున్న కూటమి ప్రభుత్వం

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీవాసుల జోలికొస్తే ఖబర్దార్.

పేద వాడి గూడు జోలికొస్తే ప్రభుత్వ పథనానికి నాంది పలుకుతాం .



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ వాసుల ప్రజలు గత దశాబ్దాలుగా నివసిస్తున్న నివాసాల జోలికి వస్తే ప్రభుత్వ పతనాని కి నాంది పలుకుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్ రంగనాయుడు హెచ్చరించారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సిపిఐ జిల్లాసహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్న. భార్గవ్ పాల్గొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ 1963 -67 =70- సంవత్సర కాలంలో ఉద్యోగుల కోసం ఇరిగేషన్ అధికారులుఇతరుల కోసం అంచలంచెలుగా 2500 గృహాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని నాటినుండి నేటి వరకు అక్కడే ప్రజలు జీవిస్తు ఉన్నారని కానీ నేటి కూటమి ప్రభుత్వము ఫైవ్ స్టార్ రీఛార్ట్ హోటల్ పేరుతో అక్కడభూముల కోసం పేద ప్రజల గూడులను కూలగొట్టి బడా పారిశ్రామిక వేత్తలకు అంతకట్టడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో జీవో నెంబర్ . 21 విడుదల చేసి ఇల్లు కూడా రిపేర్లు చేయించుకొని ఆ ప్రాంత ప్రజలు కరెంటు బిల్లులు. ఇంటి పన్నులు. కొళాయి పన్నులు. కడుతున్నారని నేటి కూటమి ప్రభుత్వము జీవో నెంబర్ 37 ఆ ప్రాంత ప్రజలకు భయబ్రాంతులకు గురి చేస్తూ నోటీసులు ఇవ్వడం తగదని శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్రీశైలం ప్రాంత ప్రజలను ఆదుకునే విధంగా ఎర్రజెండా సిపిఐ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

# ప్లాస్టిక్‌కు చెక్ స్వచ్ఛ నంద్యాలకై వినూత్న కార్యక్రమం







**1 కేజీ ప్లాస్టిక్ ఇస్తే చక్కెర, సేమియా, గుడ్ల బహుమతి. రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు తప్పవు : మంత్రి ఫరూక్ హెచ్చరిక.**

**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై కఠిన చర్యలు : కలెక్టర్ రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

పరిశుభ్రమైన నంద్యాల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, స్వచ్ఛత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ మార్కెట్ బజార్ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితోపాటు మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ స్వయంగా పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నంద్యాల నియోజకవర్గాన్ని పరిశుభ్రత, పచ్చదనంలో రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మార్కెట్ ప్రాంతాల్లో వ్యాపారులు చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని సూచించారు. "స్వచ్ఛఆంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రతి ఇంటి బాధ్యతగా భావించాలని, ప్రజల సహకారం లేకుండా ఏ కార్యక్రమమూ విజయవంతం కాదు" అని మంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఇస్తేడ నిత్యావసరాల బహుమతి స్వచ్ఛ సర్వేక్షణ్ 2025–26 కార్యక్రమంలో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు వినూత్నంగా ఏర్పాటు చేసిన "వేస్ట్ ప్లాస్టిక్ మార్పిడి కేంద్రం"ను మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రారంభించారు. ప్లాస్టిక్ కవర్లను కాల్చడం, ఖాళీ ప్రదేశాల్లో పడేయడం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హాని కలుగుతోందని పేర్కొన్నారు. ఈ కేంద్రంలో ప్రజలు 1 కిలో ప్లాస్టిక్ వ్యర్థాలను అందజేస్తే 1 కిలో చక్కెర లేదా 1 కిలో బాంబినో సేమియా లేదా 6 కోడి గుడ్లను ప్రోత్సాహకంగా అందజేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పట్టణ ప్రజలకు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా చక్కెర, సేమియా ప్యాకెట్లను పంపిణీ చేశారు. చెత్త పారబోసేవారిపై కఠిన చర్యలు వ్యాపారులు రాత్రివేళల్లో దుకాణాల చెత్తను రోడ్లపై, డ్రైనేజీల్లో వేయడం వల్ల కాలువలు మూసుకుపోయి పట్టణం కలుషితమవుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యానికి హానికరంగా మారుతున్న ఈ పరిస్థితులను నివారించేందుకు సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టి, ట్రాఫిక్ మరియు సివిల్ పోలీసుల సహకారంతో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ట్రేడ్ లైసెన్సులు కూడా రద్దు చేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్, కాగితం వంటి వ్యర్థాలను సేకరించే పేదలకు ఇది ఉపాధి అవకాశంగా మారుతుందని, వారు సేకరించిన వ్యర్థాలను అందజేస్తే ఉపాధితో పాటు పోషకాహార పదార్థాలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల అమలులో కఠినత్వం అవసరమని, చట్టాల పట్ల ప్రజల్లో బాధ్యత పెంపొందించేందుకు పెనాల్టీలు తప్పనిసరి అని పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ చురుకుగా పనిచేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని మంత్రి అభినందించారు. పిల్లల్లో కూడా స్వచ్ఛతపై చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగంపై కఠిన చర్యలు – కలెక్టర్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రతి గ్రామం, ప్రతి వార్డును పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు "స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు వివిధ థీమ్స్‌తో 16 విడతలు పూర్తి కాగా, 17వ విడతలో పూర్తిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి సారించినట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని ఇప్పటికే హోల్సేల్ వ్యాపారులు, దుకాణదారులకు అడ్వైజరీ నోటీసులు జారీ చేశామని, ఇకపై దశలవారీగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదట అవగాహన కల్పిస్తామని, ఆ తరువాత కూడా మార్పు లేకుంటే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. "మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, పరిసరాలను కూడా అంతే బాధ్యతతో కాపాడుకోవాలన్నారు. ప్రతి పౌరుడిలో సివిక్ సెన్స్ పెరిగితే నంద్యాలను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుంది" అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ మార్పిడి కేంద్రాలను మున్సిపల్ కార్యాలయం, జీజీహెచ్ ఆసుపత్రి, గాంధీచౌక్ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని, ప్రజలు రోడ్లపై లేదా కాలువల్లో ప్లాస్టిక్ వేయకుండా ఈ కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. దుకాణదారులు, వ్యాపారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా ముందుకు వస్తే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నంద్యాలను నిర్మించగలమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతపై సామాజిక బాధ్యతగా వ్యవహరించాలి

**కర్నూలు నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు**

**కే.సి. కెనాల్‌లో జరుగుతున్న స్వచ్ఛత పనుల పరిశీలన**

**స్వచ్ఛతకు సహకరించకపోతే నగరపాలకకు ఆర్థిక భారం**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలని కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. శనివారం ఆయన అశోక్‌నగర్ వద్ద కే.సి. కెనాల్‌లో జరుగుతున్న స్వచ్ఛత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఉన్న నదులు అపరిశుభ్రంగా ఉంటే పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రతిసారి శుభ్రత పనులు చేపట్టాల్సి వస్తే నగరపాలక సంస్థకు ఆర్థిక భారం పడి, లక్షల రూపాయలు వెచ్చించాల్సి వస్తుందన్నారు. రూ.10 లక్షల వ్యయంతో గత వారం రోజులుగా స్వచ్ఛత పనులు చేపడుతున్నామని, ఇందుకోసం 2 హిటాచీలు, 1 జేసీబీ, 3 ట్రాక్టర్లు, 1 టిప్పర్‌తో స్వచ్ఛత పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. అదేవిధంగా కమిషనర్ ఎన్ఆర్‌పేట, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సెట్కూర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్, ఎంజల్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ అవకాశాలు

**తాలీమ్ - ఏ - హునర్ టాలెంట్ టెస్ట్‌కు నంద్యాలలో విస్తృత ఏర్పాట్లు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జిల్లాలో ముస్లిం పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను కల్పించేందుకు ఈనెల 17వ తేదీ నిర్వహిస్తున్న "తాలీమ్ ఏ హునర్ ఎడ్యుకేషన్ మిషన్ టాలెంట్ టెస్ట్" పరీక్షకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు 10వ తరగతి ఉత్తీర్ణులైన ముస్లిం పేద విద్యార్థులు అర్హులని, ముఖ్యంగా 450 మార్కులకు పైగా సాధించిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అలాగే సి.డి.ఎస్.ఈ, ఐ సి ఎస్ ఈ వంటి పరీక్షల్లో 75 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు కూడా అర్హులని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అందిన దరఖాస్తులలో ప్రతిభ ఆధారంగా కేవలం 250 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఐఐటీ, జేఈఈ, నీట్, ఎంసెట్ లకు ఉచిత కోచింగ్‌తో పాటు ఉచిత వసతి సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా నుంచి దాదాపు 750 మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. చివరి తేదీ అనంతరం దరఖాస్తు చేసుకున్న కొంతమంది విద్యార్థులు కర్నూలు, డోన్ తదితర కేంద్రాలను కూడా ఎంపిక చేసుకున్నారని చెప్పారు. పరీక్ష ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని, విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10వ తరగతి సిలబస్ ఆధారంగా మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, నేచురల్ సైన్స్ అంశాలపై ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో 240 మంది విద్యార్థులు, శ్రీనివాస్ సెంటర్‌లోని నేషనల్ డిగ్రీ కాలేజ్‌లో 450 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లు, అవసరమైన పత్రాలు వెంట తీసుకురావాలని, పరీక్షను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్‌తో కూలీ కుటుంబం రోడ్డున

**బంగారం, నగదు గ్యాస్ సిలిండర్ సహా ఇంటి సామాగ్రి బూడిద.**








**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ఆదోని పట్టణంలోని ఖజిపుర చౌకిమట్ ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఎలక్ట్రిక్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఓ కూలీ కుటుంబానికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం మంటల్లో కాలిపోయి బూడిదైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని తీవ్రంగా వ్యాపిస్తున్న మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న సామాగ్రి, బంగారు ఆభరణాలు, నగదు పూర్తిగా కాలిపోయినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే కుటుంబానికి ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. స్థానికులు, ప్రజాప్రతినిధులు స్పందించి బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని కోరుతున్నారు.

# నంద్యాలలో తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

## -దిశానిర్దేశం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. పార్టీ బలోపేతం మరియు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంపై మంత్రి ఫరూక్ కార్యకర్తలకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలను చేరవేయడంలో కార్యకర్తలు వారధిలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, నిరంతరం ప్రజల చెంత ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నంద్యాల నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో ఆర్టీసీ ప్రైవేటీకరణ తప్పనిసరి: ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ



**పల్లె వెలుగు అమరావతి .**

ఏపీలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆర్టీసీ ప్రైవేటీకరణ తప్పనిసరి అని సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. 'ఎలక్ట్రిక్ బస్సులపై కేంద్రం సబ్సిడీ ఇస్తున్నా ఒక్కో బస్సుకు రూ. 1.70కోట్లు అవుతుంది. 10వేల బస్సులకు రూ. 17 వేల కోట్లు కావాలి. ఆర్టీసీ/ప్రభుత్వం కొనేకంటే ప్రైవేట్ ఆపరేటర్లకు ఇస్తే అదనపు భారం తగ్గుతుంది. ఫ్రీ బస్సు స్కీమ్ వల్ల భారం పెరిగింది' అని చెప్పారు. టికెట్ ధరలు పెంపు ఉండదని స్పష్టం చేశారు.

## డెంగీ నుంచి కాపాడుకుందాం





**రుద్రవరం. పల్లె వెలుగు :**

డెంగీ జ్వరం ఏడీస్ ఈజిప్టై(టైగర్ మస్కిటో) అనే దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతుందని ఇది ప్రాణాంతకమైన వ్యాధి అని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగశ్రీజా రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ డెంగీ జ్వరము ప్రధానంగా దోమ కాటు వల్ల సంభవిస్తుందని ఇది వచ్చిన వాళ్లకు ఆకస్మికంగా జ్వరం,విపరీతమైన కండరాలు, కీళ్ల నొప్పులతో పాటు కళ్ళ వెనకవైపు నొప్పి, శరీరంపై ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ళ నుండి రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటాయన్నారు డెంగ్యూ వ్యాధి మూడు దశలుగా బయటపడవచ్చు మొదటి దశలో రోగి రక్తంలో ప్లేట్లెట్లు తగ్గినా తిరిగి సాధారణ స్థితికి చేరుకోవచ్చు.మిగతా రెండు దశలలో ఈ ప్లేట్లెట్లు బాగా తగ్గడం వలన వీరికి ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందించవలసి ఉంటుంది.ఈ స్థితిలో డెంగ్యూ వ్యాధి చాలా ప్రమాదకరమైనదిగా పరిణమిస్తుంది.కాబట్టి మనం డెంగీ భారిన పడకుండా మనలను మనం కాపాడుకోవాలంటే మన పరిసరాలలో దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటిస్తూ మన ఇంటిలో ఉన్న నీటి తొట్టెలు డ్రమ్ములు మొదలగు వాటిలో ఉన్న నీటిని పారవేసి శుభ్రంగా కడిగి వాటిని ఆరబెట్టి తిరిగి తాజాగా నీరు నింపుకోవాలన్నారు. మరియు మన ఇంటి చుట్టుపక్కల పాత టైర్లు ఉపయోగంలో లేని రోళ్ళు పగిలిన గాజు సీసాలు తాగి పడేసిన టీ గ్లాసులు కొబ్బరి బోండాలు మొదలగు వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.నిలువ నీటిలో దోమలు గుడ్లు పెట్టి తమ సంతతిని వృద్ధి చేసుకుంటాయన్నారు ఈ దోమల కాటు వల్ల డెంగీతోపాటు మలేరియా, చికెన్ గున్యా మెదడువాపు బోదకాలు మొదలగు ప్రమాదకర వ్యాధులు సంభవిస్తాయన్నారు.దోమలు కుట్టకుండా నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలన్నారు. తర్వాత ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశా వర్కర్లు కలిసి గ్రామంలో డెంగీ గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రసూల్, ఫార్మసిస్ట్ నరసింహారావు ,ఆరోగ్య కార్యకర్త సారనాథ్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికలు





**నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు**

**త్వరలో 91 ఈ-ఆటోల పంపిణీ: మంత్రి టీజీ భరత్ గుప్తా**

**డిసెంబర్ నాటికి 5 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ తొలగింపు: కలెక్టర్ డా. ఏ. సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ప్లాస్టిక్ వ్యర్థాల శాశ్వత నియంత్రణే ధ్యేయంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా స్పష్టం చేశారు. శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా వెంకటరమణ కాలనీలోని వీనస్ కాలనీ రైతు బజార్‌లో "ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్" థీమ్‌తో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో మంత్రి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో కలిసి వారు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రజలకు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. జపాన్ తరహాలో నగర పారిశుధ్యం: మంత్రి టీజీ భరత్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి జపాన్ పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడి మున్సిపల్ కార్పొరేషన్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని గుర్తుచేశారు. జపాన్ తరహాలో మన నగరాలు కూడా పరిశుభ్రంగా మారాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. నగరంలో డ్రైన్లు బ్లాక్ కాకుండా ఉండేందుకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. అలాగే నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వాటి నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ నాటికి 'లెగసీ వేస్ట్' ముక్తి: కలెక్టర్ డా. ఏ. సిరి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ, నగర పారిశుద్ధ్య నిర్వహణ కోసం మూడు దశల్లో 91 ఈ–ఆటోలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. గార్గేయపురం సమీపంలో ఎం.ఆర్.ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) కేంద్రంతో పాటు, 'వేస్ట్ టు వెల్త్' లక్ష్యంగా ఐ.ఎస్.డబ్ల్యూ.ఎమ్ ప్లాంట్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. దీని ద్వారా 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ కూడా అందుబాటులోకి రానుందని వెల్లడించారు. నగరంలో పేరుకుపోయిన 5 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. మరికొన్ని కీలక నిర్ణయాలు, ముఖ్యాంశాలు: ఆరోగ్య హెచ్చరిక: మైక్రో ప్లాస్టిక్స్ వల్ల క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత వచ్చే ప్రమాదం ఉన్నందున సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి. గ్రీన్ కవర్ పెంపు: జిల్లాలో ప్రస్తుతం 6 శాతంగా ఉన్న ట్రీ కవర్‌ను పెంచేందుకు 45 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా కార్యాచరణ. గ్రామీణ ప్రాంతాల్లో 'స్వచ్ఛ రథం': వ్యర్థాలను ఇచ్చిన వారికి రోజువారీ వస్తువులను అందించే వినూత్న కార్యక్రమం అమలు. రోడ్ల మరమ్మతులు, మౌలిక వసతులు: కర్నూలు నగరాన్ని 'పాట్‌హోల్ ఫ్రీ' (గుంతలు లేని) రోడ్లుగా తీర్చిదిద్దుతాం. వీధి దీపాల కొరతను తీరుస్తాం. త్రాగునీటి సమస్యకు పరిష్కారం: పాణ్యం నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారానికి అమృత్ 2.0 కింద 30 ఎమ్ఎల్‌డీ వాటర్‌ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు. ఈ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఇంచార్జి ఆర్డీఓ అనురాధ, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు మరియు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలులో రూ.1.50 కోట్లతో అత్యాధునిక 'తలసేమియా కేంద్రం'

మొదటి పేజీ తరువాయి

అత్యాధునిక తలసేమియా కేంద్రాన్ని నెలకొల్పడం అభినందనీయమన్నారు. ఈ కేంద్రం ఏపీతో పాటు సరిహద్దున ఉన్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల రోగులకు ఎంతో ఊరటనిస్తుందని, వారి జీవన కాలాన్ని పెంచేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. టి.జి.వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రికి అవసరమైన 'మైక్రోటామ్' పరికరం కొనుగోలు కోసం తన ఎంపీ నిధుల నుండి రూ. 9 లక్షలు కేటాయిస్తున్నట్లు ఎంపీ ప్రకటించారు. రక్తదానం–ప్రాణదానం: డిఎంహెచ్వో కామేశ్వర ప్రసాద్ డిఎంహెచ్వో కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. రక్తదానం ఎంతో పవిత్రమైనదని, అపోహలు వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్ర రావు మాట్లాడుతూ.. ఈ భవనం తలసేమియా రోగులకు ఒక సంజీవనిలా మారుతుందని, ఉదారంగా స్పందించిన మంత్రి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత కె.వి.సుబ్బారెడ్డి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్




శ్రీనివాసులు, కుమారస్వామి రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, రక్తదాతలు మరియు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# కల్లూరు అర్బన్ 16 వార్డుల్లో మౌలిక వసతులు కల్పించాలి

**మున్సిపల్ కమిషనర్‌కు వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని వినతి**

**రోడ్లు, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కల్లూరు అర్బన్ పరిధిలోని 16 వార్డులలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించి, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అధికారులను కోరారు. శనివారం ఆయన వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో కలిసి కర్నూలు మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కల్లూరు అర్బన్ పరిధిలోని పలు వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి, వినతిపత్రం అందజేశారు. ప్రజారోగ్యానికి ముప్పు తక్షణ చర్యలు అవసరం: అనంతరం కాటసాని రామభూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కల్లూరు అర్బన్ లోని పలు ప్రాంతాల్లో రోడ్లు తీవ్రంగా దెబ్బతినడం వల్ల వాహనదారులు, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే నిలిచిపోతోందని, దీనివల్ల దోమలు ప్రబలి ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కమిషనర్‌కు వివరించారు. చీకట్లోనే వార్డులు వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలి: వార్డుల్లో చాలా చోట్ల వీధి దీపాలు పనిచేయడం లేదని, రాత్రి వేళల్లో ప్రజలు, ముఖ్యంగా మహిళలు బయటకు రావడానికి భయపడుతున్నారని తెలిపారు. పనిచేయని వీధి లైట్లను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు, అవసరమైన చోట్ల కొత్త లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతంగా జీవించేలా మున్సిపల్ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, పనులను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాటసాని రామభూపాల్ రెడ్డి గారితో పాటు వైఎస్ఆర్సిపి స్థానిక కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, పారిశుధ్య విభాగానికి చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శనేశ్వర జయంతి




**కర్నూలు ప్రతినిధి. మే 16 ( పల్లె వెలుగు ):**



శనేశ్వర జయంతి మరియు అమావాస్య మూడు పర్వదిన కార్యక్రమం పురస్కరించుకొని పవిత్ర తుంగభద్ర నది తీరాన గీతా ప్రచార ధామం ప్రక్కన వెలసిన శ్రీ శనీశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుండి వేలాది మంది భక్తుల సమక్షంలో స్వామివారి అభిషేక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి కర్నూల్ నగరంలో ఉన్న పెద్ద పెద్ద వ్యాపారస్తులు అధికారులు రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారికి తమ స్వహస్తాలతో తైలాభిషేకం చేసి అనంతం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి దేవస్థానం అధ్యక్షులు రమణ ,ఇల్లూరు రమణ గసింహాద్రి రమేష్ దేవస్థాన ప్రధాన అర్చకులు రంగస్వామి ,మహాబలేష్ సజ్జనార్మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గన్నారు.

# డీఆర్వో అశోక్‌ను సత్కరించిన కొత్తూరు ప్రధాన అర్చకులు నారాయణ స్వామి

**పల్లె వెలుగు పాణ్యం.**



నంద్యాల జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) పి.అశోక్‌ను శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణస్వామి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని డీఆర్వో కార్యాలయంలో ఆయనను కలిసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్వోకు నారాయణస్వామి శాలువా, స్వామివారి శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రతిమ, కంకణ ధారణ చేసి వేద ఆశీర్వచనాలు అందించారు. స్వామివారి కృపాకటాక్షాలతో జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా అర్చకులు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ యునాని ఆసుపత్రి వైద్యురాలి దాష్టికం

**రోగులకు మందులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న వైద్యురాలు.**



**ఆదోని ( పల్లె వెలుగు ):**

గతంలో వైద్యురాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ యూనియన్ నాయకులు. ఆదోని ప్రభుత్వ జనరల్ యునాని ఆసుపత్రి (జి యు హెచ్)లో ఇన్చార్జి వైద్యురాలు మందులు ఉండి కూడా రోగులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న వైద్యురాలు పై చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ ఇచ్చిన ఫిర్యాదుకు ఈరోజు కడప నుంచి రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ నాగముని నాయక్ వచ్చి విచారణ చేసి బాధితులకు మందులు ఇప్పించారు.మందులు ఉండి కూడా రోగులకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన ఇన్చార్జి వైద్యురాలు పై ఉన్నత సాయి అధికారులకు రిపోర్టు పంపి చర్యలు తీసుకుంటామని ఆమె ఇచ్చారు బాధితుడు రంగన్న మాట్లాడుతూ నా సమస్యను ఎస్ ఎఫ్ ఐ నాయకులు కి చెప్పిన వెంటనే స్పందించి నాకు పక్షాన ఉంటూ నాకు న్యాయం చేసిన ఎస్ ఎఫ్ ఐ నాయకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎరువుల అక్రమ విక్రయాలపై కలెక్టర్ ఉక్కుపాదం

**జిల్లాలో 15 ఎరువుల దుకాణాల లైసెన్స్‌లు సస్పెండ్**

**రికార్డుల్లో తేడాలుంటే చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హెచ్చరిక**

**రైతులకు అమ్మిన వెంటనే ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



జిల్లాలో ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎరువుల దుకాణాల యాజమాన్యాలను తీవ్రంగా హెచ్చరించారు. శనివారం కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న 'సూర్య ట్రేడర్స్', బంగారు పేటలోని 'శ్రీ శివ రామకృష్ణ' ఎరువుల దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని యూరియా నిల్వలు, విక్రయ రికార్డులు, రైతులకు సరఫరా చేస్తున్న విధానాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మచ్చుకైనా సరిపోని నిల్వలు.. షాప్ లైసెన్స్ సస్పెండ్ తనిఖీల్లో భాగంగా 'శ్రీ శివ రామకృష్ణ' ఎరువుల దుకాణంలోని రికార్డుల స్టాక్‌కు, గ్రౌండ్‌లో ఉన్న అసలు స్టాక్‌కు మధ్య భారీ వ్యత్యాసం ఉండటాన్ని కలెక్టర్ గమనించారు. దీంతో తక్షణమే సదరు దుకాణం లైసెన్స్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ రోజుతో కలిపి జిల్లాలో ఇప్పటివరకు నిబంధనలు ఉల్లంఘించిన 15 ఎరువుల దుకాణాల లైసెన్స్‌లను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. "హాట్‌స్పాట్ అవుట్‌లెట్లు"గా గుర్తింపు నిరంతర నిఘా ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో పంటల సాగు తక్కువగా ఉన్నప్పటికీ, కొన్ని దుకాణాల్లో యూరియా అమ్మకాలు అసాధారణంగా పెరగడంపై రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా తనిఖీలు చేపట్టామన్నారు. గత 3 సంవత్సరాల సగటు అమ్మకాలతో పోలిస్తే ప్రస్తుతం విపరీతంగా విక్రయాలు జరుపుతున్న రిటైల్ దుకాణాలను "హాట్‌స్పాట్ అవుట్‌లెట్లు"గా గుర్తించి ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. గతంలో ఒకటి లేదా ఒకటిన్నర టన్నుల మేర మాత్రమే విక్రయాలు జరిగిన చోట, ఇప్పుడు భారీ వ్యత్యాసాలతో అమ్మకాలు నమోదవుతుండటంతో క్షేత్రస్థాయి పరిశీలనలు వేగవంతం చేశామన్నారు. ఈ-పాస్ నమోదు తప్పనిసరి: తక్షణ బిల్లింగ్: రైతు ఎరువు కొనుగోలు చేసిన వెంటనే బిల్లు జారీ చేయాలి. ఆ వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో స్పష్టంగా చూపించాలి. ఆధార్ ధృవీకరణ: ప్రతి ఎరువు సంచిని రైతుల ఆధార్ నంబర్, ఓటీపీ లేదా వేలిముద్ర ధృవీకరణ ద్వారా మాత్రమే ఈ-పాస్ (వ-ాశీా) యంత్రంలో నమోదు చేసి విక్రయించాలి. కచ్చితంగా రైతుల ఫోన్ నంబర్లను సేకరించాలి. ఆలస్యంగా నమోదు చేస్తే చర్యలు: ఫిబ్రవరిలో జరిగిన విక్రయాలను ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఏప్రిల్‌లో ఈ-పాస్‌లో నమోదు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, ఇలాంటి అవకతవకలకు పాల్పడితే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. సమగ్ర నివేదిక ఇవ్వాలని జేసీకి ఆదేశం జిల్లాలో ఈ నెలలో అధికంగా యూరియా విక్రయాలు జరిగిన దుకాణాల వివరాలను, అందుకు గల కారణాలను విశ్లేషిస్తూ 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' (సమగ్ర నివేదిక) సిద్ధం చేయాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్‌ను ఆదేశించారు. ఎరువులు కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే వినియోగించబడేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, కర్నూలు మండల వ్యవసాయ అధికారి రుఫస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకే ప్రభుత్వం మొట్టమొదటి ప్రాధాన్యత

**మెప్మా ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు 'ఎగ్-కార్ట్'ల పంపిణీ**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



మహిళలు ఆర్థికంగా ఎదగాలని, వారి సాధికారత కోసమే ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే), టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కల్లూరు అర్బన్ పరిధిలోని అబ్బాస్ నగర్ లో గల రవీంద్ర జూనియర్ కాలేజీ ప్రాంగణంలో మెప్మా (వీజూహీూ) ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు నిర్వహించిన 'ఎగ్-కార్ట్'ల (గ్రుడ్ల విక్రయ బండ్లు) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి, లబ్ధిదారులైన పొదుపు సంఘాల మహిళలకు ఎగ్-కార్ట్‌లను అధికారికంగా ప్రారంభించి అందజేశారు. సొంత కాళ్లపై నిలబడాలి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి: ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. పొదుపు సంఘాల మహిళలు కేవలం రుణాలు తీసుకోవడానికే పరిమితం కాకుండా, ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి వినూత్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని ఆకాంక్షించారు. మెప్మా ద్వారా అందిస్తున్న ఈ ఎగ్-కార్ట్‌లు మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. మహిళలు వ్యాపార రంగంలో రాణించి సొంత కాళ్లపై నిలబడినప్పుడే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గంలోని మహిళలందరికీ ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఘనంగా ఏర్పాట్లు: మెప్మా అధికారులు మాట్లాడుతూ.. మహిళలకు స్థిరమైన ఉపాధి మార్గాలను చూపేందుకే ఈ ఎగ్-కార్ట్ ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, రానున్న రోజుల్లో మరికొంతమంది లబ్ధిదారులకు వీటిని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఉన్నతాధికారులు, రవీంద్ర జూనియర్ కాలేజీ యాజమాన్యం, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ గోడల వీర హనుమంతరాయు డు స్వామి వారి ఆలయంలో వైభవంగా అమావాస్య పూజలు

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వేలాది మంది భక్తులు..**

**అన్నదాన కార్యక్రమం ఘనం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





కల్లూరు మండలం ఇండస్ట్రియల్ ఎస్టేట్ సమీపంలో గల ఇందిరమ్మ గృహముల దగ్గర వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీ గోడల వీర హనుమంతరాయు డు స్వామి ఆలయంలో అమావాస్య పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం తెల్లవారుజాము నుంచే స్వామి వారికి విశేష పూజలు, ఆకు పూజలు,అభిషేకాలు, అర్చనలు, అలంకారాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలరించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు: ఈ అమావాస్య వేడుకల్లో పాల్గొనేందుకు కల్లూరు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం ఉదయం అల్పాహార సౌకర్యం, మధ్యాహ్నం మహా మంగళ హారతి తర్వాత అన్నదాన (భోజన) వితరణ కార్యక్రమం చేపట్టారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. ఆకట్టుకున్న సాయంత్రం భజనలు: సాయంత్రం వేళ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. భక్తులందరూ స్వామి వారి నామస్మరణతో ఆధ్యాత్మిక తన్మయత్వంలో మునిగితేలారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తుల రాకతో ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిసర ప్రాంతాలన్నీ హనుమాన్ నామస్మరణతో మారుమోగాయి.

# జిల్లా వ్యాప్తంగా “మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే ”









**మాదకద్రవ్యాలను పూర్తిగా అరి కట్టేదిశగా “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా విస్తృత తనిఖీలు. సరైన పత్రాలు లేని 42 వాహనాలు స్వాధీనం . 42 సారా ప్యాకెట్లు సీజ్.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**


జిల్లాలో మాదకద్రవ్యాల నియం త్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్ర మం “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ పర్యవే క్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో జిల్లా లోని అన్ని పోలీసు సబ్ డివిజ న్‌లలో శనివారం మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృ తంగా నిర్వహించారు. పత్తికొండ సబ్ డివిజన్ -వెల్దుర్తి గ్రామంలో ఎమ్మిగనూ రు సబ్ డివిజన్ నందవరం పీఎస్ పరిధిలోని కనకవీడు గ్రామం ఆదోని సబ్ డివిజన్ - కౌతాళం పీఎస్ పరిధిలో ని కుప్పగల్ గ్రామం, కర్నూలు సబ్ డివిజన్ - కర్నూల్ తాలుకా పియస్ పరి ధిలోని వెంకన్నబావి, దిన్నెదేవ రపాడు, అంబేద్కర్ నగర్ ప్రాంతా లలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా మరి యు సంబంధిత నేరాలను అరిక ట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు.డిఎస్పీలు, సిఐలు, ఎస్సై లు ,స్పెషల్ టీం లు, పోలీసు సిబ్బంది మొత్తం160మంది పాల్గొ న్నారు. హాట్ స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తని ఖీలు చేపట్టారు. 500 ఇళ్ళను తనిఖీలు చేశారు. 2,500మందిని తనిఖీలు చేశా రు.120వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 42 వాహ నాలను స్వాధీనం చేసుకున్నారు.వెల్దుర్తి పియస్ పరిధిలో 42 సారా ప్యాకెట్లను సీజ్ చేసి, కేసు నమోదు చేశారు.మాదకద్రవ్యాల విని యోగం వల్ల కలిగే ఆరోగ్య, సామా జిక ,చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్ర వ్యాల వినియోగం యువత భవిష్య త్తును నాశనం చేస్తుం దని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరిం చారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెం బర్ 1972 కు సమాచారం అందించా లని పోలీ సులు విజ్ఞప్తి చేశారు. సమా చారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గో ప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో భాగం గా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజల తో కలిసి మాదక ద్రవ్యాలకు వ్యతిరే కంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు. సమా జాన్ని డ్రగ్స్ రహితంగా మార్చ డంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్య మని ఈ సందర్భంగా పోలీసు అధికారు లు పేర్కొన్నారు.మాదకద్రవ్యాలను పూర్తిగా అరిక ట్టే దిశగా “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీ సు అధికారులు తెలిపారు.ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమా జాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి ,కర్నూలు ఇన్చార్జి డిఎస్పి ఉపేంద్ర బాబు, సిఐలు, ఎస్సైలు , స్పెషల్ టీం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కుప్పగల్ గ్రామంలో పోలీసుల భారీ ‘కార్డన్ & సెర్చ్’









**48 అక్రమ మద్యం బాటిళ్లు సీజ్!**

**ఆపరేషన్ వజ్రప్రహార్’లో భాగంగా తెల్లవారుజాము నుంచే ముమ్మర తనిఖీలు**

**పాత నేరస్థులు, ట్రబుల్ మాంగర్లకు గట్టి హెచ్చరికలు.. కౌన్సిలింగ్**

**డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజలు భాగస్వాములు కావాలి పోలీస్ అధికారులు.**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**

రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనే ధ్యేయంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఐపీఎస్ (ఐ జి పి) పర్యవేక్షణలో సరికొత్తగా చేపట్టిన “ఆపరేషన్ వజ్రప్రహార్” శనివారం కర్నూలు జిల్లాలో ముమ్మరంగా సాగింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రత్యక్ష ఆధ్వర్యంలో పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుప్పగల్ గ్రామంలో ఈ రోజు ఉదయం 06:00 గంటల నుండి పోలీసులు భారీ ‘కార్డన్ & సెర్చ్’ (తనిఖీలు) నిర్వహించారు. ఆపరేషన్ ప్రారంభానికి ముందే ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో నిఘా పెట్టి, గంజాయి మరియు నార్కోటిక్ వినియోగం జరుగుతోందని అనుమానించిన హాట్‌స్పాట్ ప్రాంతాలు, అద్దె ఇళ్లు, ఖాళీ భవనాలలో విస్తృతంగా సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 48 బాటిళ్ల అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇద్దరు (2) సస్పెక్ట్ షీట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పాత గంజాయి కేసుల్లో ఉన్న ముద్దాయిలతో పాటు, గ్రామంలోని సస్పెక్ట్ వ్యక్తులను, గొడవలకు దిగే అవకాశం ఉన్న ట్రబుల్ మాంగర్స్ ను స్పాట్‌కు పిలిపించి గట్టిగా హెచ్చరించారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, సత్ప్రవర్తనతో మెలగాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే గ్రామంలోని రైతులకు సైతం మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు.యువత భవిష్యత్తు కోసం ‘వజ్రప్రహార్ ప్రతిజ్ఞ’ ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ వంటి అలవాట్లు యువత భవిష్యత్తును అంధకారం చేయడమే కాకుండా, కుటుంబాలను రోడ్డున పడేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పోలీసులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలందరూ కలిసి “ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ” చేశారు.ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 మీ పరిసరాల్లో గంజాయి, డ్రగ్స్ లేదా అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ భారీ ఆపరేషన్‌లో ఆదోని రూరల్ సిఐ సి.నల్లప్ప, ఆదోని 2 టౌన్ సీఐ రాజ శేఖర్ రెడ్డి, 1 టౌన్ ఎస్ఐ విజయ్ కుమార్, పి సి ఆర్ ఎస్ఐ గోపాల్, పెద్ద తుంబలం ఎస్ఐ విద్య శ్రీ మరియు సుమారు 25 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ధాన్యం నిల్వలపై ప్రత్యేక తనిఖీ**

**బస్తాల తరలింపుపై అధికారులకు ఆదేశాలు**

**కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి**



**నారాయణపేట, మే 16 పల్లె వెలుగు**

జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక దామరగిద్ద మండలంలోని బాపన్‌పల్లి ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో కొనసాగుతున్న ఏర్పాట్లు, ధాన్యం నిల్వల పరిస్థితిని పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరిశీలన సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన వరి ధాన్యం బస్తాలను కలెక్టర్ పరిశీలించారు. రైతులు విక్రయించిన ధాన్యం ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను వెంటనే సంబంధిత మిల్లర్లకు తరలించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తరలింపులో జాప్యం జరిగితే రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు. ధాన్యం నిల్వలు, తరలింపు, మిల్లింగ్ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

# 2029 నాటికి అధికారం బహుజనులదే

**బహుజన విప్లవ వీరుడు మారోజు వీరన్న ఆశయ సాధనకు కృషి చేయాలి**

**టిఆర్పీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్**

**సూర్యాపేట మే 16 పల్లె వెలుగు**



2029 నాటికి అధికారం బహుజనులదేనని,బహుజన విప్లవ వీరుడు, సామాజిక తెలంగాణ సృష్టికర్త మారోజు వీరన్న ఆశయ సాధనకు కృషి చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో శనివారం సాయంత్రం మారోజు వీరన్న 27 వర్ధంతి సందర్భంగా టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన మారోజు వీరన్న వర్ధంతి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 1997 వ సంవత్సరంలో కామ్రేడ్ మారోజు వీరన్న తెలంగాణ మహాసభని ఇదే గాంధీ పార్కులో ఏర్పాటుచేసి సామాజిక తెలంగాణ సబ్బండ వర్గాలతోనే సాధ్యమని ఆటపాటలతో గొంతు ఎత్తి చాటి చెప్పిన గొప్ప మహనీయుడని కొనియాడారు. మారోజు వీరన్న అగ్రకులాలకు వ్యతిరేకంగా అన్ని కులాలను కలుపుకొని సామాజిక న్యాయమే ధ్యేయంగా పనిచేశాడని చెప్పారు. ఆయన చూసిన స్ఫూర్తి, మార్గం తెలంగాణ రాష్ట్ర సాధన అని అన్నారు. మారోజు వీరన్న కోరుకున్నది సామాజిక తెలంగాణ అని, భౌతిక తెలంగాణ కాదని తెలిపారు. మారోజు వీరన్న మార్క్సిజం లెనినిజం అంబేద్కరిజం కావాలని కులాలు మతాలు లేని సమాజం కావాలని ఆకాంక్షించాడని తెలిపారు. కేవలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలైన బహుజన కులాలని ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకొని అగ్రకులాలు పెత్తనం చాలాఇస్తున్నాయని దుయ్యబట్టారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో మారోజు వీరన్న ఎన్ కౌంటర్ చేయబడ్డాడని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గం, సబ్బండ వర్గాలకు దిక్సూచి అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం నుంచి దమ్మున్న నిబద్ధత కలిగిన నిక్కర్సైన అయిన ప్రజల మనిషి వట్టే జానయ్య యాదవ్ ని అత్యధిక మెజార్ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న నాయకత్వం లో బహుజన రాజ్యాధికారం కోసం బహుజనులలో చైతన్యం తీసుకురావడానికి మేమెంతో మాకంత వాటాను సాధించడానికి జూన్ 2 నుంచి చేపట్టే పాదయాత్ర ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్లపై కఠిన చర్యలు తప్పవు






**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక**

**'ఎల్ఆర్‌యస్ మేళా'కు విశేష స్పందన**

**ప్రక్రియ పూర్తి చేసుకోకపోతే అనధికార లేఅవుట్లుగానే గుర్తింపు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగర పరిధిలో ఉన్న అనధికార లేఅవుట్లపై కఠిన చర్యలు తప్పవని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. శనివారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెండో రోజు 'ఎల్ఆర్‌యస్ మేళా' నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ మేళాకు దరఖాస్తుదారుల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనధికార లేఅవుట్ల యజమానులు తప్పనిసరిగా ఎల్ఆర్‌యస్ ప్రక్రియ పూర్తి చేసుకుని తమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. ప్రక్రియ పూర్తి చేయకుండా వదిలేస్తే ఆయా లేఅవుట్లు అనధికార లేఅవుట్లుగానే పరిగణించబడతాయని స్పష్టం చేశారు. ఇప్పటికే వాటిపై కఠిన చర్యలు ప్రారంభించామని, ఇందులో ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గేది లేదని తెలిపారు. కర్నూలు నగర అభివృద్ధి, ప్రణాళికాబద్ధమైన నిర్మాణాలు, ప్రజా సౌకర్యాల విస్తరణ కోసం లేఅవుట్ల క్రమబద్ధీకరణ ఎంతో అవసరమన్నారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పూర్తిచేసుకున్న తర్వాతే తదుపరి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. శుక్రవారం, శనివారం నిర్వహించిన మేళాలో 39 మందికి ప్రొసీడింగ్స్ జారీ చేయగా, తద్వారా కార్పొరేషన్‌కు రూ.36 లక్షల ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. అలాగే షార్ట్‌ఫాల్ ఉన్న దరఖాస్తులకు అవసరమైన పత్రాలు సమర్పించాలని 466 మందికి ఇంటిమేషన్ ఇచ్చామని తెలిపారు. ఫీజులు చెల్లించి దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మరో 424 మందికి సమాచారం అందించినట్లు చెప్పారు. కాబట్టి దరఖాస్తుదారులు జాప్యం చేయకుండా వెంటనే ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సిటీ ప్లానర్ వై.వి. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ భూముల వ్యవహారంపై సమగ్ర పరిశీలనకు ఆదేశాలు



**ప్లాట్ల కేటాయింపులు, భూ యాజమాన్యం, రిజిస్ట్రేషన్ వివరాలపై స్పష్టతకు చర్యలు. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని ఆటోనగర్ భూముల వ్యవహారానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదికలు సిద్ధం చేసి స్పష్టత తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆటోనగర్ భూముల విషయంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఆర్డీఓ విశ్వనాధ్, జిల్లా రిజిస్ట్రార్ అశోక్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆటోనగర్‌కు సంబంధించిన భూముల మొత్తం విస్తీర్ణం, ప్లాట్ల కేటాయింపులు, యాజమాన్య హక్కులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించి స్పష్టమైన నివేదికలు సమర్పించాలని అధికారులను సూచించారు. ఆటోనగర్ పరిధిలో మొత్తం ఎంత భూమి ఉందో, ఎవరెవరికి ప్లాట్లు కేటాయించబడ్డాయో, ఏ విధానంలో కేటాయింపులు జరిగాయో, ప్రస్తుతం ఆ భూముల స్థితి ఏమిటో పూర్తి వివరాలతో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గతంలో జరిగిన సబ్‌డివిజన్లు, రిజిస్ట్రేషన్లు, భూ యాజమాన్య మార్పులపై కూడా లోతైన పరిశీలన చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఏ పి ఐ ఐ సి ద్వారా కేటాయించబడిన భూముల వివరాలు, ఈటీఎస్ హాస్పిటాలిటీ పేరిట రూపొందిన ప్రతిపాదనలు, రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం నమోదైన ప్లాట్ల వివరాలు, నిషేధిత జాబితాలో ఉన్న భూముల పరిస్థితి వంటి అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయం ద్వారా భూముల డిక్లరేషన్ ప్రక్రియ ఎలా నిర్వహించబడింది, రిజిస్ట్రేషన్‌లు ఏ విధంగా జరిగాయి, అసలు భూముల యాజమాన్యం ఎవరిదనే అంశాలపై స్పష్టత తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆటోనగర్ భూముల వ్యవహారంలో ఉన్న సమస్యలను అన్ని కోణాల్లో పరిశీలించి, అవసరమైన సవరణలు మరియు తదుపరి చర్యలను సంబంధిత శాఖల సమన్వయంతో చేపడతామని కలెక్టర్ సూచించారు.

# ఇ ఫైలింగ్ అయిన పత్రికలకు వెంటనే అక్రెడిటేషన్ లు ఇవ్వండి

**రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో పౌర సరఫరాల డిడి కి వినతి పత్రం.**



**ఆదోని ( పల్లె వెలుగు ) :**

పెండింగ్ లో ఉన్న పత్రికలకు వెంటనే అక్రెడిటేషన్ లు ఇవ్వలని కర్నూలు పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ కి రాయలసీమ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బత్తిన నవీన్ చంద్ర శేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ గతంలో అక్రిడిటేషన్లు కొన్ని పత్రికలకు సర్క్యులేషన్ తక్కువ ఉన్నాయని ఈ ఫైలింగ్ చేసేటపుడు ఆర్ఎన్ఐ రూల్ ప్రకారం సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు మాత్రమే అక్రిడిటేషన్లు ఇవ్వాలని సర్క్యులేషన్ తక్కువ ఉన్న పత్రికలకు ఈ ఎకనామికల్ సంవత్సరము లో ఆర్ఎన్ఐ రూల్ ప్రకారం పేపర్ సర్క్యులేషన్ అప్లోడ్ చేసుకుంటే రూల్ ప్రకారం అక్రెడిటేషన్ ఇచే విధంగా అక్రెడిటేషన్ కమిటీ తీర్మానించింది.ఏప్రిల్ 1 ఫస్ట్ నుండి ఇ- ఫైలింగ్ సైట్ ఓపెన్ కావడం తో అర్హత పొందిన పత్రిక నిర్వాహులు ఇ- ఫైలింగ్ చేయించి 45 రోజుకు అవుతున్నా ఇంతవరకు అక్రిడిటేషన్లు ఇవ్వకుండా ఉన్నారని ప్రతి జిల్లాలో ఇలాంటి సమస్య లేదని ఈ జిల్లాలో ఎందుకు వచ్చిందని డిడి నీ అడిగారు. అక్రిడిటేషన్లు పెండింగ్ ఉండడం చినపత్రికల నిర్వహుకులు చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే మంజూరు అయిన అక్రిడిటేషన్లు ఇవ్వాలని కోరారు.సమాచారా శాఖా డిడి జయమ్మ అందుకు సమాధానంగా మాట్లాడుతూ ఇంకా కొన్ని పత్రికలు, చానల్స్ చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని.ఇక్కడ తగిన స్టాఫ్ లేక పోవడం వలన ఇబ్బంది ఉందన 15 రోజులలో మూడోసారి కమిటీ కూర్చునే విధంగా చూసి..పెండింగ్ ఉన్నా పత్రికలకు అక్రెడిటేషన్ లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయలసీమ జర్నలిస్ట్ ఫోరం జాయింట్ సెక్రటరీలు రాజేంద్ర ప్రసాద్,ఉసేన్,కిశోర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

- జగిత్యాల కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం
- పారదర్శకతే చట్టం ప్రధాన లక్ష్యం
- అధికారులకు కీలక సూచనలు



**జగిత్యాల, మే 16 పల్లె వెలుగు**

సమాచార హక్కు చట్టం అమలు, ప్రజలకు సమాచారాన్ని సమర్థంగా అందించే విధానాలపై జగిత్యాల కలెక్టరేట్‌లో పీఐఓలు, ఏపీఐఓలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థపై విశ్వాసాన్ని పెంపొందించడం, పారదర్శకత, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడమే సమాచార హక్కు చట్టం ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సదస్సుకు ప్రధాన అతిథిగా హాజరైన ఆయనతో పాటు రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాస్ రావు, దేశాల భూపాల్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, అప్పీలేట్ అధికారులు, పీఐఓలు, ఏపీఐఓలు కూడా హాజరయ్యారు. సమాచారం ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమని, ప్రజలు కోరిన సమాచారాన్ని అందించడం అధికారుల బాధ్యత అని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును సమాచార హక్కు చట్టం కల్పించిందని గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న సమాచారం ప్రజలకు సంబంధించినదేనని, దానిని అందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులంతా ప్రజాసేవకులమనే విషయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టంలోని నిబంధనలు, అధ్యాయాలు, సెక్షన్లపై పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. దరఖాస్తుల నిర్వహణ, మూడో పక్ష సమాచార విధానం, అందించాల్సిన సమాచారం, మినహాయింపు అంశాలపై సవివరంగా వివరించారు. ప్రజా సంస్థలకు సంబంధించిన వివరాలను నిరంతరం నమోదు చేస్తూ సంబంధిత రికార్డులను నవీకరించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా వివరాలను వెబ్‌సైట్లలో ఉంచాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మందికి సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అందించామని, వేల సంఖ్యలో అప్పీలు కూడా వస్తున్నాయని వెల్లడించారు. సమాచార హక్కు చట్టం అమలులో అధికారులు సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి ఉద్యోగిలో బాధ్యత, నైతిక విలువలను పెంపొందించే ముఖ్యమైన చట్టమని అన్నారు. ప్రజల వినతులకు సకాలంలో స్పందించి త్వరితగతిన సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, అప్పీలేట్ అధికారులు, పీఐఓలు, ఏపీఐఓలు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జన గణన కార్యక్రమానికి వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలి: కమిషనర్ సిఎచ్ హన్మంత రెడ్డి



**సూర్యాపేట మే 16 పల్లె వెలుగు**

సూర్యాపేట పట్టణంలో జరిగే జనగణన కార్యక్రమానికి వచ్చేటువంటి ఎన్యుమరేటర్లకు ప్రతి ఒక్కరు సహకరించి తమ వివరాలు తెలపాలని సెన్సెస్ చార్జ్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి తెలిపారు .పట్టణములో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు ఎన్ యురేటర్లకు పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తొలిసారి జరుగుతున్న జనగణన అని తెలిపారు .సూర్యాపేట పట్టణంలో జన గణనకు సుమారు 267 మంది ఎనిమరేటర్లు 43 మంది సూపర్వైజర్లు పట్టణంలో పనిచేస్తున్నారని వీరందరూ 48 వార్డులో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జనగణనలో తొలక భవనాలు కుటుంబాలు ఆస్తుల వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, సూపర్వైజర్లు సుధీర్ రెడ్డి, శ్రీనివాసు ఎన్ని మరేటర్ దేవి రెడ్డి ఉమా తదితరులు పాల్గొన్నారు

# రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం

**మిల్లుల వద్ద 12 గంటల్లోపు అన్ లోడింగ్ పూర్తి కావాలి**

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశాలు**




**సూర్యాపేట కలెక్టరేట్ మే 16 పల్లె వెలుగు**

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులతో ధాన్యం సేకరణపై వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం అనుకున్న స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రారంభంలో రోజుకు 5 వేల నుండి 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపిన ఆయన.. ఇకపై ఆ వేగాన్ని పెంచి రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సమయానికి లారీలు రావడం లేదని, వచ్చిన లారీలను కూడా సెంటర్ ఇంచార్జ్ లు కొన్ని నిర్దిష్ట మిల్లులకు మాత్రమే ఎక్కువగా పంపిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల మిల్లుల వద్ద లారీలు గంటల తరబడి నిలిచిపోతున్నా యన్నారు. మండల తహశీల్దార్లు ప్రత్యేక బాధ్యత తీసుకొని, మిల్లుల వద్ద ఎక్కువ లారీలు నిలిచిపోయిన చోట త్వరితగతిన అన్ లోడింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలి. అదే విధంగా మిల్లుకు చేరుకున్న లారీలు 12 గంటల లోపు అన్ లోడింగ్ పూర్తి చేయాలని, ఒకవేళ 12 గంటల లోపు అన్ లోడింగ్ ప్రారంభం కాకపోతే, వెంటనే ఆ లారీలను ప్రత్యామ్నాయ అన్ లోడింగ్ పాయింట్లకు మళ్లించాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నుండి లారీలో ధాన్యం లోడింగ్ పూర్తి చేసి, 3 గంటల లోపు మిల్లుకు తరలించాలన్నారు. ఏ మిల్లుకు ఎన్ని వాహనాలు వెళ్తున్నాయి, ఎంత అన్ లోడింగ్ జరిగింది అనే రిపోర్టుతో పాటు, కొనుగోలు కేంద్రాలకు ఎన్ని లారీలు వస్తున్నాయనే పూర్తి వివరాలను రోజువారీగా ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో హమాలీల కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, దాన్యం లోడింగ్, అన్ లోడింగ్ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు మూడు షిఫ్టులలో హమాలీలు పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే లేదా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎస్ఓ మోహనబాబు, డిసిఓ ప్రవీణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయస్ శ్రీధర్ రెడ్డి, డిఎంఓ నాగేశ్వర శర్మ, ఎఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన మిల్లర్లు బాధ్యత తీసుకోవాలి: ఎస్పీ కె నరసింహ

**మిల్లుకు వచ్చిన వాహనాల నుండి త్వరితగతిన వరి ధాన్యం దిగుమతి చేయాలి.**



**సూర్యాపేట రూరల్ మే 16**

మిల్లులో వరి ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని ఎస్పి నరసింహ మిల్లర్లను కోరారు. సూర్యాపేట రూరల్ పరిధి జనగామ రోడ్డు లో ఉన్న వజ్ర రైస్ మిల్ నందు వరి ధాన్యం దిగుమతులను ఎస్పీ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. పంట దిగుమతి బాగా వచ్చింది, రైతులు అకాల వర్షాల వల్ల నష్టపోకుండా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన వరి ధాన్యాన్ని వాహనాల నుండి త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని మిల్లు యజమానులకు సూచించారు, రైతుల పక్షాన బాధ్యత తీసుకుని వారికి అండగా నిలవాలని కోరారు. మిల్లు యజమానులతో, మిల్లులో పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి ధాన్యం దిగుమతి వివరాలు తెలుసుకున్నారు. వరి ధాన్యాన్ని తరలించడానికి లారీ యజమానులు డ్రైవర్లు సహకరించాలని కోరారు. పండిన పంట వర్షంలో తడవకుండా రైతులు జాగ్రత్తగా ఉండాలని అవసరమైన తార్పాలీన్లు పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపాలని సూచించారు. ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్ మిల్లు నిర్వాహకులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పై రాజీలేని పోరాటం









**-అర్హులైన వారందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి**

**-ప్రమాదభీమా పునరుద్ధరించాలి**

**-జర్నలిస్టుల సంక్షేమ నిధికి నిధులు కేటాయించాలి**

**-మానిఫెస్టో లో పెట్టిన విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి**

**-రిటైర్డ్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కోసం సీఎంను కలుస్తాం**

**-వార్తలు విషయంలో విచక్షణ అవసరం**

**-తప్పుడు వార్తలు రాస్తే న్యాయస్థానాలకు వెళ్లకుండా దాడులు చేయడం తగదు**

**-రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు**

**కర్నూలు, మే 16 ( పల్లె వెలుగు ) :**

జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు అన్నారు. శనివారం నగరంలోకి ఎస్టీయూ భవన్ లో ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐవీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం రెన్యువల్ చేయించుకోవడం జరిగిందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రమాద భీమా పథకం పునరుద్ధరణ కోసం ఒత్తిడి తీసుకురావడం జరిగిందని, ప్రస్తుతం ఈ ఫైల్ ఫైనాన్స్ లో ఉందని, త్వరలోనే ఈ పథకం కూడా పునరుద్ధరణ అవుతుందన్నారు. 2019 కు ముందు 23,000 అక్రిడిటేషన్లు ఉంటే.. గత ప్రభుత్వం 9 వేలకు కుదించిందన్నారు. ప్రస్తుతం అక్రిడిటేషన్ కమిటీల్లో యూనియన్ల ప్రాధాన్యతను సాధించామని, 15 వేల వరకు అక్రిడిటేషన్లు సాధించామని, ఇంకా కొన్ని జిల్లాల్లో రెండు, మూడు కమిటీ సమావేశాలు కూడా ఉన్నాయని, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో మాదిరి అందరికీ అక్రెడిటేషన్లు వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇటీవల ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశాలకు సీఎం చంద్రబాబు వచ్చారని, 18 డిమాండ్లు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, దీంతో సీఎం కూడా చేయడానికి అవకాశం ఉన్నవి చేయాలని మంత్రులకు, అధికారులకు సూచించారన్నారు. చజయమన్నారు. ప్రస్తుతం ప్రమాద భీమా పథకం ఫైనాన్స్ వద్ద ఉందని, జర్నలిస్టులకు ఇంటి పట్టాలపై.. రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందని, రానున్న ఆరేడు నెలల్లో ఇంటి పట్టా, పక్కా ఇళ్లు నిర్మాణం సమస్య పరిష్కారం అవుతుందన్నారు. గతంలో జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించిందని, గత ప్రభుత్వం ఈ పథకాన్ని అటకెక్కించిందని చెప్పారు. అలాగే మరుగున పడిన ఉత్తమ జర్నలిస్ట్స్ ల అవార్డుల ఎంపిక తిరిగి ఇస్తున్నారన్నారు. అర్హులైన జర్నలిస్టులు ఆన్లైన్లో దరఖాస్తులు పంపవచ్చన్నారు. జర్నలిస్ట్స్ కు పించన్ ఇవ్వాలని అడిగామని, ప్రభుత్వం ఏకీభవించలేదన్నారు. తమిళనాడులో రూ.15 వేలు ఇస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో.. ఎక్కువ మంది ఉండడం వల్ల ముందుకు వెళ్లలేకపోతుందన్నారు. జర్నలిజంలో 58 ఏళ్లకు రిటైర్డ్ అవుతామని,15 ఏళు అనుభవం ఉన్నవాళ్లకు పింఛన్ ఇవ్వాలని కోరామన్నారు. మనపై దాడులు పెరుగుతున్నాయని, జాగ్రతగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తల ప్రభావం వల్ల నిజమైన జర్నలిస్ట్స్ పైన పడుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలు త్వరగా నమ్మకండని, అవి నమ్మి వార్తలు అసలే ఇవ్వొద్దని, నిర్ధారించుకున్న తర్వాతే ఇవ్వాలని సూచించారు. జర్నలిస్టులకు రక్షణ చట్టం లేకపోవడం వల్లే దాడులు పెరుగుతున్నాయన్నారు. వార్తలు తప్పు అయితే.. న్యాయ పరంగా పోరాటం చేయాలని.. దాడులు చేయడం అన్యాయమని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై కేసులు పెడుతున్నారని, వీటన్నిటిపైన ఉద్యమ రూపంలో ముందుకు వెళ్లాలని సూచించారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు రక్షణ చట్టం రావాలని కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్నానన్నారు. జర్నలిస్టులకు టోపీలు పంపిణీ: మౌర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు, యూనియన్ నాయకులకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు తో కలసి డాక్టర్ వసీం టోపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసీం మాట్లాడుతూ... వార్తల సేకరణలో జర్నలిస్టులు నిత్యం బిజీగా ఉంటారన్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం పట్ల కనీస జాగ్రత్తలు కూడా తీసుకోవడం లేదన్నారు. ప్రధానంగా ఎండాకాలం ఎండలు మండుతున్నాయని, తలమీద ఎలాంటి రక్షణ లేకుండా జర్నలిస్టులు క్రయాణిస్తున్నారని ఈ క్రమంలో కొందరు వడదెబ్బకు గురై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని చెప్పారు. అలా కాకుండా ఎండకు వెళ్ళేటప్పుడు టోపీలు ధరించాలని సూచించారు జర్నలిస్టుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తమ ఆసుపత్రి తరుపున టోపీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. చివరిగా ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన ఈ ఎన్ రాజును రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఈ.ఎన్.రాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వెంకట సుబ్బయ్య, కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి, రాష్ట్ర సమితి సభ్యులు భాష్యం మధు, జిల్లా సహాయ కార్యదర్శులు శివరాజ్ కుమార్, అవినాష్, నాయకులు మల్లి, హరి, రమేష్, ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫీ, జిల్లా అధ్యక్షుడు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జలధార-జలహారతి కార్యక్రమ పనులను జూన్ 30 లోపు పూర్తి చేయండి






**నీటి సంరక్షణకు సమగ్ర కార్యాచరణ.. మైక్రో బేసిన్ ప్లాన్లతో భూగర్భ జలాల పెంపు. -జిల్లా కలెక్టర్ జి రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో చేపట్టిన "జలధార-జలహారతి" కార్యక్రమ పనులను నిర్దేశిత గడువు జూన్ 30 లోగా పూర్తి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ నుండి జల ధార జల హారతి బ్రోపతి పురోగతి పనులపై ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలధార-జలహారతి" కార్యక్రమం కింద జిల్లాలో మొత్తం 2,223 పనులు మంజూరుకాగా, వాటిలో ఇప్పటికే 2,005 పనులు గ్రౌండింగ్ పూర్తి చేసుకున్నాయని, ఇంకా ప్రారంభం కాని 177 పనులు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మంజూరైన పనుల గ్రౌండింగ్ మరియు పూర్తిస్థాయి అమలులో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ఇదే ఉత్సాహంతో పనులను వేగవంతం చేసి జూన్ 30వ తేదీలోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల అమలులో గరిష్ట స్థాయిలో ఉపాధి కూలీలను వినియోగించుకోవడంతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని సూచించారు. అధిక వర్షపాతం నమోదై చెరువులు నిండిన ప్రాంతాల నుంచి అదనపు నీటిని, నీటి కొరత ఉన్న ప్రాంతాలకు మళ్లించేలా వాగులు, వంకలు, కాలువలను పూడికతీత చేసి నీటి వనరుల సమర్థ వినియోగానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ట్యాంకులు నిండే విధంగా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న 330 ట్యాంకుల ఆధారంగా భూగర్భ జలాల మట్టం పెంపుదలకు మైక్రో బేసిన్ వారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. "జలధార-జలహారతి" కింద చేపట్టిన పనుల ప్రభావాన్ని కొలిచే విధానాన్ని త్వరలోనే ఖరారు చేసి, వాటి ఫలితాలను సమగ్రంగా అంచనా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, అనుసంధానం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులను గుర్తించి అన్నమయ్య జిల్లా తరహాలో ప్రెజెంటేషన్ రూపంలో రూపొందించాలని సూచించారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, గ్రామీణాభివృద్ధి లక్ష్యాలతో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి





**వచ్చే వారంలో 10 వేల అడ్మిషన్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించి విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, అంగన్‌వాడీ సూపర్వైజర్లతో బడి పిలుస్తోంది కార్యక్రమం క్రింద అడ్మిషన్లు, ట్రాన్సిషన్ శాతం, రీ-అడ్మిషన్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫస్ట్ క్లాస్‌కు అర్హత ఉన్న 14,248 మంది చిన్నారుల్లో ప్రస్తుతం 7,615 మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఇది 53.41 శాతమేనని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే వారంలో కనీసం 10 వేల అడ్మిషన్లు పూర్తి చేయాలని కలెక్టర్ లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు అందుతున్నప్పటికీ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పదవ తరగతి ఫలితాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థుల ఫలితాల విషయంలో ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను తరచూ తనిఖీ చేసి మౌలిక వసతులు పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మహిళలకు స్త్రీనిధి అండ: సీతక్క

**ప్రజాభవన్‌లో వార్షిక కార్యాచరణ సమావేశం**

**మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**స్త్రీనిధి సేవలపై మంత్రి ప్రశంసలు**

**హైదరాబాద్, మే 16 పల్లె వెలుగు**

మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి సంస్థ ఒక బలమైన వేదికగా నిలుస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన స్త్రీనిధి వార్షిక కార్యాచరణ ప్రణాళిక అమలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల ఆర్థిక సాధికారతకు స్త్రీనిధి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, స్త్రీనిధి ఎండీ విద్యాసాగర్ రెడ్డి, డిప్యూటీ ఎండీ శ్రీనాథ్‌తో పాటు పెద్ద సంఖ్యలో స్త్రీనిధి ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్త్రీనిధి ఉద్యోగులు ఏర్పాటుచేసుకున్న సిబ్బంది సంక్షేమ సంఘాన్ని మంత్రి అభినందించారు. ఉద్యోగుల ఐక్యత సంస్థ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సంస్థ లక్ష్యాలను కూడా గుర్తుంచుకోవాలని సీతక్క సూచించారు. లక్షలాది మహిళల జీవితాలతో ముడిపడిన స్త్రీనిధి సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు కల్పించడమే కాకుండా బాధ్యతలను కూడా నిర్దేశించిందని మంత్రి గుర్తుచేశారు. స్త్రీనిధి సంస్థను ఉద్యోగులు తమ కుటుంబంలా భావించి కాపాడుకోవాలని సూచించారు. సంస్థ అభివృద్ధి చెందితే ఉద్యోగుల భవిష్యత్తు కూడా మరింత భద్రంగా ఉంటుందని పేర్కొన్నారు. రెండు వేల పదకొండులో ప్రారంభమైన స్త్రీనిధి సంస్థ ప్రస్తుతం మహిళల ఆర్థిక సాధికారతలో కీలకపాత్ర పోషిస్తోందని మంత్రి తెలిపారు. అధిక వడ్డీ వ్యాపారుల బారిన పడుతున్న మహిళలను ఆదుకోవడానికి ఈ సంస్థ ఏర్పాటైందన్నారు. ప్రస్తుతం ఇది గ్రామీణ మహిళలకు పెద్ద ఆధారంగా మారిందని వివరించారు. ఇప్పటివరకు స్త్రీనిధి ద్వారా ముప్పై రెండు లక్షల మందికి పైగా మహిళలకు ఇరవై నాలుగు వేల కోట్ల రూపాయల రుణాలు అందించడం గొప్ప విజయమని సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ మహిళలకు స్త్రీనిధి ఒక నమ్మకమైన మహిళా బ్యాంక్‌గా ఎదుగుతోందని కొనియాడారు. ఇతర రాష్ట్రాలు కూడా ఈ నమూనాను అనుసరిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వరులను




చేయడమేనని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు అందించే వడ్డీ లేని రుణాల పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలకు పెంచినట్లు వెల్లడించారు. మహిళల అభివృద్ధే తెలంగాణ అభివృద్ధికి ప్రధాన పునాదిగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. దేశ స్థూల ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. గ్రామీణ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. స్త్రీనిధి సంస్థపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల కోసం పనిచేస్తున్న సంస్థ ప్రతిష్టను దెబ్బతీయడానికి అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రచారాలను ఉద్యోగులంతా కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. స్త్రీనిధి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ఎండీ విద్యాసాగర్ రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో పదవీ విరమణ చేయనున్న ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు స్త్రీనిధి ద్వారా ముప్పై రెండు లక్షల మందికి పైగా మహిళలకు ఇరవై నాలుగు వేల కోట్ల రూపాయల రుణాలు అందించడం గొప్ప విజయమని సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ మహిళలకు స్త్రీనిధి ఒక నమ్మకమైన మహిళా బ్యాంక్‌గా ఎదుగుతోందని కొనియాడారు. ఇతర రాష్ట్రాలు కూడా ఈ నమూనాను అనుసరిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమేనని మంత్రి స్పష్టం చేశారు. స్త్రీనిధి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ఎండీ విద్యాసాగర్ రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో పదవీ విరమణ చేయనున్న ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు స్త్రీనిధి ద్వారా ముప్పై రెండు లక్షల మందికి పైగా మహిళలకు ఇరవై నాలుగు వేల కోట్ల రూపాయల రుణాలు అందించడం గొప్ప విజయమని సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ మహిళలకు స్త్రీనిధి ఒక నమ్మకమైన మహిళా బ్యాంక్‌గా ఎదుగుతోందని కొనియాడారు. ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు స్త్రీనిధి ద్వారా ముప్పై ఇతర రాష్ట్రాలు కూడా ఈ నమూనాను అనుసరిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమేనని మహిళా సంఘాలకు అందించే వడ్డీ లేని రుణాల పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలకు పెంచినట్లు వెల్లడించారు. మహిళల అభివృద్ధే తెలంగాణ అభివృద్ధికి ప్రధాన పునాదిగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. దేశ స్థూల ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. గ్రామీణ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. స్త్రీనిధి సంస్థపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల కోసం పనిచేస్తున్న సంస్థ ప్రతిష్టను దెబ్బతీయడానికి అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రచారాలను ఉద్యోగులంతా కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. స్త్రీనిధి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ఎండీ విద్యాసాగర్ రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో పదవీ విరమణ చేయనున్న ఆయన సేవలను ఇప్పటివరకు స్త్రీనిధి ద్వారా ముప్పై రెండు లక్షల మందికి పైగా మహిళలకు ఇరవై నాలుగు వేల కోట్ల రూపాయల రుణాలు అందించడం గొప్ప విజయమని సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ మహిళలకు స్త్రీనిధి ఒక నమ్మకమైన మహిళా బ్యాంక్‌గా ఎదుగుతోందని కొనియాడారు. ఇతర రాష్ట్రాలు కూడా ఈ నమూనాను అనుసరిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమేనని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు అందించే వడ్డీ లేని రుణాల పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలకు పెంచినట్లు వెల్లడించారు. మహిళల అభివృద్ధే తెలంగాణ అభివృద్ధికి ప్రధాన పునాదిగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. దేశ స్థూల ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. గ్రామీణ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. స్త్రీనిధి సంస్థపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల కోసం పనిచేస్తున్న సంస్థ ప్రతిష్టను దెబ్బతీయడానికి అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రచారాలను ఉద్యోగులంతా కలిసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. స్త్రీనిధి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ఎండీ విద్యాసాగర్ రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో పదవీ విరమణ చేయనున్న ఆయన సేవలను కొత్త నాయకత్వంలో స్త్రీనిధి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# ఆర్గానిక్ జిల్లాగా తీర్చిదిద్దుదాం




**పాడేరు, మే 16 పల్లె వెలుగు**

అందరి సహకారంతో జిల్లాను ఆర్గానిక్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి పిలుపునిచ్చారు.మాట్లాడుతున్న కలెక్టర్ టి.నిషాంతి, పక్కన జేసీ శ్రీపూజ 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'లో కలెక్టర్ నిషాంతి పిలుపు( అందరి సహకారంతో జిల్లాను ఆర్గానిక్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పర్యావరణానికి కాపాడుతూ, రసాయన ఎరువులకు దూరంగా ఉంటూ సేంద్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేయడం ద్వారా జిల్లాను ఆర్గానిక్‌కు తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. అందుకు అందరూ సహకరించాలన్నారు. పర్యావరణ హితమైన పనులు, వర్థ్యాల పునర్వినియోగం చేసే గ్రీన్ ఎంటర్‌ప్రైజెస్ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తడి, పొడి చెత్త, కాఫీ వ్యర్థాలతో వర్మీ కంపోస్ట్ వంటి ఎరువుల తయారీతో పర్యావరణం మెరుగుపడుతుందన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ, సీపీఆర్ సీఈవో వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి కేపీ.చంద్రశేఖర్, డీఎల్‌పీవో పీఎస్.కుమార్, ఎంపీడీవో రతన్‌తేజ్, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుంచి సంపద సృష్టి

**పాడేరు, మే 16 పల్లె వెలుగు**



చెత్త నుంచి సంపద సృష్టికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి అన్నారు. కిండంగిలోని వర్మీ కంపోస్ట్ యూనిట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ టి.నిషాంతి, పక్కన జేసీ శ్రీపూజ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి చెత్త నుంచి సంపద సృష్టికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.నిషాంతి అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో కిండంగి గ్రామంలోని చెత్త సంపద కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా అక్కడున్న వర్మీ కంపోస్ట్ యూనిట్‌ను ఆసక్తిగా పరిశీలించి, వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడ సేకరించిన చెత్తను వేర్వేరుగా నిల్వ చేసినవి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చెత్త నుంచి సంపద సృష్టికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వర్మీ కంపోస్ట్ తయారీ, వినియోగం పెరగాలని, ఇందుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం చెత్త సంపద కేంద్రం ఆవరణలోని గాంధీ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.శ్రీపూజ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి కేపీ.చంద్రశేఖర్, డీఎల్‌పీవో పీఎస్.కుమార్, ఎంపీడీవో రతన్‌తేజ్, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాల బందోబస్తుకు 700 మంది పోలీసులు

**పాడేరురూరల్, మే 16 పల్లె వెలుగు**



ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు మూడు రోజులు జరగనున్న పాడేరు మోదకొండమ్మ రాష్ట్ర జాతరకు 700 మంది సిబ్బందిని బందోబస్తుకు నియమించామని జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు. మోదకొండమ్మ ఉత్సవ బందో బస్తు నిర్వహణపై పోలీసు సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ అమిత్ బర్దార్ ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు మూడు రోజులు జరగనున్న పాడేరు మోదకొండమ్మ రాష్ట్ర జాతరకు 700 మంది సిబ్బందిని బందోబస్తుకు నియమించామని జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాలు సజావుగా జరగడానికి రెండు శక్తి టీమ్‌లు, మూడు డ్రోన్ పార్టీలు, క్రైమ్ పార్టీ సిబ్బంది పట్టణ పరిసర ప్రాంతాల్లో మొహరిస్తాయన్నారు. ఉత్సవాల దృష్ట్యా భారీ వాహనాలు, సరుకు రవాణా వాహనాలు పాడేరు పట్టణంలోకి ప్రవేశించడాన్ని శనివారం నుంచి నిషేధించమన్నారు. ఉత్సవాల మూడు రోజులు ప్రతీ రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి పట్టణంలోకి వాహనాలను అనుమతించమన్నారు.

# పొదుపు సరే, విదేశీ మదుపులు ఏవీ

**మే 16 పల్లె వెలుగు**

'దేశ ఆర్థిక వ్యవస్థకు నానా సమస్యలు సంచితమవుతున్నాయి. దిగుమతి సుంకాలపై అమెరికాతో మన సంబంధాలు సజావుగా లేవు. అవి కలహశీలంగా పరిణమిస్తున్నాయి. సకల... 'దేశ ఆర్థిక వ్యవస్థకు నానా సమస్యలు సంచితమవుతున్నాయి. దిగుమతి సుంకాలపై అమెరికాతో మన సంబంధాలు సజావుగా లేవు. అవి కలహశీలంగా పరిణమిస్తున్నాయి. సకల కార్యకలాపాలకు విస్తరిస్తూ, విజృంభిస్తున్న కృత్రిమ మేధ సాంకేతికతను స్వంతంగా సమకూర్చుకోవడంలో మనం వెనుకబడి ఉండడమే కాకుండా తప్పుదోవలో కూడా ఉన్నాము. ఎన్నికలలో జయపతాక నెగురవేసే విషయమై ఎంతగా శ్రద్ధాసక్తులు చూపుతున్నారో అంతకంటే మిన్నగా విదేశీ పెట్టుబడిని మళ్లీ దేశానికి తీసుకువచ్చేందుకు దృష్టి పెట్టాలి, అందుకు దీక్షాదక్షతలు చూపాలి. ప్రైవేట్ పెట్టుబడి స్తబ్దమైపోయింది. కారణమేమిటి? వ్యాపారరంగ క్షేత్రస్థాయి వాతావరణం అంతులేని కష్టనష్టాలకు మాత్రమే ఆస్కారమిచ్చేదిగా ఉన్నది. అడుగడుగునా కఠిన నిబంధనలు, దర్యాప్తు సంస్థలు వ్యాపారవేత్తలను అమితంగా భయపెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యాపార సౌలభ్యం ఎలా సాధ్యమవుతుంది? భారత ఆర్థిక వ్యవస్థ శక్తిసామర్థ్యాల పట్ల ఆశావాదులూ ఉన్నారు, నిరాశావాదులూ ఉన్నారు. అయితే ఈ ఇరువురినీ భారత్ ఒకేలా అసంతృప్తికి లోనుచేస్తోంది మనకు ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన స్టాక్ మార్కెట్ ఉన్నది. దానిని కాపాడుకునేందుకైనా మనం జాగరూకత చూపకపోతే ఎలా?'పాఠక మహాశయా, ఇవి నా మాటలు అనుకుంటున్నారా? నావి కావు. పోకిరీ వ్యాఖ్యలు చేసే ముందు కొంచెం నెమ్మదించండి. ఇవి రుచిర్ శర్మ (ప్ట్రవ =అంవ ఖఅస ఖీఝశ్రీశ్రీ శీట చీఏఅశీఅం, ఔఞ్ఞీ షవత్ షతీశీఅస్త్ర షఙ్ఞ ఋజూఝశ్రీఅంఎ మొదలైన సుప్రసిద్ధ పుస్తకాల రచయిత) వ్యాఖ్యలవి. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరుతెన్నులకు తీవ్ర అభిశంసనే ఆ వ్యాఖ్యలు. ఆ వ్యాఖ్యలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నానని ఒప్పుకుంటున్నాను. అమెరికాతో సన్నగిల్లిన సంబంధాలు, విదేశీ పెట్టుబడులను మళ్లీ ఆకర్షించవలసిన ఆవశ్యకత, వ్యాపార సౌలభ్యానికి సానుకూలంగా లేని పరిస్థితులు, దర్యాప్తు సంస్థల పాత్ర గురించి రుచిర్ శర్మ వ్యాఖ్యలతో విభేదించవలసిన అవసరమేమున్నది? ఆ విషయాలేవీ ప్రజల దృష్టికి రావడం లేదు. పార్లమెంటరీ, ప్రజా చర్చలలో వాటిని తెలివిగా ఉపేక్షిస్తున్నప్పుడు ప్రజలకు వాస్తవాలు ఎలా తెలుస్తాయి నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆనంద డోలికలలో ఉండగా దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని ఆయన గుర్తించారు. ఆ కఠోర సత్యాన్ని ఆయన అసాధారణంగా ఒప్పుకున్నారు. ప్రభుత్వం చేసిన తప్పులు, చేయని ప్రజాహిత పనులకు సంభవించిన, ఇంకా సంభవిస్తోన్న ఎనలేని కష్టనష్టాలకు ఉపశమనంగా ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి అభిలషిస్తున్నారు. ఆ మేరకు పిలుపునిచ్చారు కూడా. వాస్తవాలు ఎంత కఠినంగా ఉన్నాయో చూడండి: ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ సంయుక్త యుద్ధం ప్రారంభమై ఈ నెల 31 నాటికి మూడు నెలలు పూర్తవుతాయి. యుద్ధం ఆగిపోయే





సూచనలు కానరావడం లేదు; పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి; బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.95.70గా ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు; అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతం; గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతం; ఏప్రిల్‌డిసెంబర్ 2025లో నికర విదేశీ పెట్టుబడి ఇలా ఉన్నది: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 300 కోట్ల డాలర్లు (ఇది చాలా స్వల్పం) కాగా, విదేశీ సంస్థాగత పెట్టుబడులు 4.3 బిలియన్ డాలర్ల కంటే తక్కువ; 202526 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ మూలధన పెట్టుబడుల ప్రతిపాదనల మొత్తం విలువ రూ.6.6 నుంచి 6.8 లక్షల కోట్లు; 202526లో బంగారం దిగుమతుల విలువ 7200 కోట్ల డాలర్లు; ఏడాదికి 50 రోజుల పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసిన తరువాత పేద ప్రజలకు లబ్ధి చేకూర్చే వేతన ఉపాధి కార్యక్రమం ఏదీ అమల్లో లేదు. ఈ సమస్యలన్నిటినీ అధిగమించడమెలా? ప్రస్తుత ఆపత్కాలాన్ని అధిగమించేందుకు చేయవలసిన వాటి విషయమై ఆయన నేరుగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవేమిటో చూద్దాం. బంగారం దిగుమతులను నిలిపివేయాలి లేదా గణనీయంగా తగ్గించాలి? అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో ఆత్మసంయమనం వహించాలి. అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. ఇంకా ఇలాంటివే మరికొన్ని. మంచిదే. ప్రజలు పాటిస్తారు. కొన్ని విషయాలలో ప్రభుత్వ సూచనలు రాకముందే వారు వాటిని పాటిస్తున్నారని కూడా చెప్పవచ్చు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే ప్రధానమంత్రి తక్షణమే చేయవలసింది ఒకటి ఉన్నది: తన ప్రభుత్వ పనితీరును నిశితంగా విశ్లేషించుకోవడం. ఆత్మపరిశీలనతోనే అన్ని మంచి పనులు ప్రారంభమవుతాయి మరి. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారకుడుగా మొదట ప్రధానమంత్రినే చెప్పాలి. ఆయన ఇంచుమించు ప్రతి రోజూ ఢిల్లీ నుంచి సుదూర ప్రాంతాలలో ప్రాంభోత్సవాలకు లేదా కొత్త ప్రభుత్వ పదవీ ప్రమాణ స్వీకారోత్సవాలకు విమానంలో వెళుతుంటారు (తిరిగి ఢిల్లీకి వస్తారు). ఆయన కాన్వాయ్ చాలా పొడవుగా ఉంటుంది. ఇప్పుడు దానిని కుదించారనుకోండి. ఇక ఆయన ఆర్థికమంత్రి దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత దుర్గతి గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదు (యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఒకటి భారత్‌ను నాలుగు బలహీన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేర్కొన్నదని ఆమె మహదానందంతో చెప్పుతుంటారు). 201314లో ప్రపంచవ్యాప్త ఆర్థిక సంక్షోభానికి ట్యాపర్ టాంట్రమ్ (ఒక కేంద్ర బ్యాంకుసాధారణంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన ఆర్థిక ఉద్దీపనను తగ్గిస్తుందని లేదా పెంచుతుందని సంకేతం ఇచ్చినప్పుడు ఆర్థిక మార్కెట్లలో కనిపించే అస్థిర ప్రతిచర్య) దారి తీసిందని, యూపీఏ ప్రభుత్వం వెన్వెంటనే ప్రతిస్పందించి పటిష్ఠ చర్యలతో పరిస్థితిని చక్కదిద్దిందని ఆమె చెప్పనే చెప్పరు. స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేట్లే యూపీఏ ప్రభుత్వ సమర్థతకు ఒక తిరుగులేని నిదర్శనం. 201213లో జీడీపీ వృద్ధిరేటు 5.5శాతం కాగా, సంక్షోభ సంవత్సరంలో అంటే 201314లో ఆ వృద్ధిరేటు 6.4శాతంగా ఉన్నది. వాణిజ్య మంత్రి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేయడంలో మహా బిజీగా ఉంటున్నారు. గత ఐదేళ్ల కాలంలో ఆయన మొత్తం తొమ్మిది స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేశారు. అయితే ఈ ఒప్పందాలు హామీ ఇస్తున్న వాటికి, నిబంధనలు అనుమతించే వాటికి మధ్య చాలా అంతరం ఉన్నదని ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతమెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయాలని, రూపాయి మారకం రేటుకు స్థిరీకరించాలని ప్రధానమంత్రి సంకల్పించారు. ఇది సరైన, సత్ఫలితాల నివ్వగల ఆలోచనే, సందేహం లేదు. సరే, మళ్లీ రుచిర్ శర్మ వద్దకు వెళదాం. ప్రధానమంత్రి చేయవలసిన కృషి చాలా ఉన్నది. ఆయన తలపడవలసిన సమస్యలు, సవాళ్లు అనేకమున్నాయి. తొట్ట తొలుత ఆర్థిక, వాణిజ్య కార్యకలాపాల నియంత్రణ వ్యవస్థల (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెబీ, సీబీడీటీ, సీబీఐటీ, వాణిజ్య మంత్రిత్వ శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మొదలైనవి) పని విధానాన్ని పునఃపరిశీలించాలి; ప్రస్తుత విధానాలు, నిబంధనలను ఉపసంహరించాలి. ఇవి, సరళీకృత ఆర్థిక విధానాలు అమల్లోకి రాకముందు అంటే 1990ల ముందు కాలంలో వలే నియంత్రణ ఆధారిత స్వభావంతో ఉన్నాయి. అంతేకాకుండా వ్యాపార సౌలభ్యానికి దోహదం చేసేవిగా కాకుండా ఆ రంగంలోని వ్యక్తులు, సంస్థలను నిరుత్సాహపరిచేవిగా ఉన్నాయన్నది ఒక కఠోర వాస్తవం; దర్యాప్తు సంస్థలను కఠినంగా అదుపుచేయాలి. వాటిని ఎలాంటి సంకుచిత, రాజకీయ ప్రయోజనాలకు ఎవరిపైనా ఉసిగొల్పకూడదు; రూపాయి మారకం రేటు స్థిరపరచాలి. మరింత స్పష్టంగా చెప్పాలంటే రూపాయి విలువను దృఢతరం చేయాలి. ఇవన్నీ చేసినప్పుడు, జరిగినప్పుడే విదేశీ పెట్టుబడులు మళ్లీ మన దేశానికి వస్తాయి. అవి మళ్లీ వెల్లువెత్తేలా ప్రధాని మోదీ పటిష్ఠ చర్యలు చేపడతారా? ప్రస్తుత మంత్రులలో చాలామంది మార్కెట్ సంశయవాదులే అయినందున ఆయన ఆ ఆవశ్యక చర్యలను అంత సులభంగా చేపట్టలేరు. మరి ఆ చర్యలు విధిగా చేపట్టవలసినవి కనుక అందుకు అర్థశాస్త్ర ప్రాజ్ఞులు, వివేకశీలురు అయిన వ్యక్తుల సహాయాన్ని తప్పక తీసుకోవాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు మార్కెట్‌స్నేహపూర్వక ఆర్థికవేత్త ఒకరి నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రికి సూచిస్తున్నాను. ఆ బృందంలోని సభ్యులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఆ నాయకుడికి విధిగా కల్పించాలి. ఆ నిపుణుల బృందం 15 రోజులలోగా తన సలహాలు నివేదించాలి. ప్రధానమంత్రి వాటిపై అంతే శీఘ్రంగా కార్యాచరణకు పూనుకోవాలి.

# మోదమ్మ ఉత్సవాలు ఆరంభం

**మే 16 పల్లె వెలుగు**



మన్యం వాసుల ఆరాధ్య దేవతమోదకొండమ్మ ఉత్సవాలు ఆదివారం నుంచి పాడేరులో ఘనంగా ప్రారంభం కానున్నాయి. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కొలిచే మోదకొండమ్మ ఉత్సవాలు మూడు రోజులు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. మోదకొండమ్మను దర్శించుకునేందుకు మారుమూల గిరిజన గూడెల్లో నివసించే వారితోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలిరానున్నారు. ఉత్సవాలకు సంబంధించినఏర్పాట్లన్నీ ఉత్సవ కమిటీ, అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. పాడేరు మోదకొండమ్మ అమ్మవారు.మోదకొండమ్మ అత్తవారి ఇంటి నుంచి పుట్టింటికి తీసుకువచ్చే తంతుతో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. స్థానిక ఆలయం (అత్తవారిల్లు)లోని కొలువు తీరే ఉత్సవ విగ్రహాన్ని, పాదాలను ఆదివారం ఉదయం భారీ ఊరేగింపుతో తీసుకువచ్చి అమ్మవారి పుట్టిల్లుగా భావించే స్థానికంగా ఏర్పాటు చేసిన శతకంపట్టు పందిరిలో ప్రతిష్ఠిస్తారు. శతకంపట్టులో మోదకొండమ్మ కొలువుదీరడంతోనే మూడు రోజుల ఉత్సవాలు మొదలవుతాయి. ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు. ఈసందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఘటాలతో ఊరేగింపు కనుల పండువగా సాగుతుంది. రెండు రోజులు(సోమ, మంగళవారాలు) అక్కడే ప్రత్యేక పూజలు కొనసాగుతాయి. అలాగే శతకంపట్టులో కొలువుతీరిన అమ్మవారిని మూడో రోజు తిరిగి ఆలయంలో చేర్చడం (అనుపోత్సవం)తో ఉత్సవాలు ముగుస్తాయి.

## సాగులో ఉన్న వారందరిని రీసర్వేలో నమోదు చేయాలి : సిపిఐ(ఎం) డిమాండ్



చీడికాడ మండలం కోణాం రి సర్వేలో భాగంగా సాగులో ఉన్న వారందరికీ నమోదు చేసి గత రీ సర్వేలో జరిగిన తప్పులను సరిచేయాలని కోరుతూ కోణం సచివాలయం వద్ద సిపిఐ(ఎం) ఆందోళన చేపట్టింది. అనంతరం గ్రామ సచివాలయం సర్వేయర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు గంటా శ్రీరామ్, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోణం పంచాయతీలో 14 గ్రామాల్లో సుమారు 350 నుండి 400 వరకు గిరిజనులు, పేద రైతులు వాళ్ళ తాత తండ్రుల నుండి ఆ భూమిని సాగు చేసుకుని జీవనోపాది పొందుతున్నారని, వారందరికీ న్యాయం చేయాలని కోరారు. గత 60 సంవత్సరాల నుండి అనేకమార్లు అధికారులు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదని ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న రీసర్వే ద్వారా అయినా గత తప్పులను సరిచేయాలని కోరారు. ఏ భూములు ఎవరు సాగుదారులుగా ఉన్నారో వారందరికీ న్యాయం చేయాలని అన్నారు. న్యాయం జరిగేంత వరకు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, దుప్పు దాసు, చలుగు భీము నాయుడు, దారకొండ, బొబ్బరి నాగరాజు, చలుగు శ్రీనివాసరావు, గాలి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

**ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ డిమాండ్**




**మే 16 పల్లె వెలుగు**

నీట్ పరీక్షా పత్రం లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం అన్నమయ్య, విశాఖ, తిరుపతిలో విద్యార్థులు నిరసన తెలిపారు. పరీక్షా పత్రం లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. తిరుపతిలోని ఎంఆర్ పల్లి సర్కిల్ ధర్నా చేపట్టారు . ఈ సందర్భంగా తిరుపతి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు పవిత్ర, అక్బర్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయి కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్ కుమార్, సి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏర్పడిన నాటి నుండి పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను నిరంతరం చాటుకుంటూనే ఉందని, నేడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయత లేని, అసమర్థమైన కేంద్రీకరణ ప్రయత్నాలను కేంద్రం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎన్ టిఎను రద్దు చేసి, పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను నిరంతరం చాటుకుంటూనే ఉందని, నేడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయత లేని, అసమర్థమైన కేంద్రీకరణ పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను నిరంతరం చాటుకుంటూనే ఉందని, నేడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయత లేని, అసమర్థమైన కేంద్రీకరణ పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను నిరంతరం చాటుకుంటూనే ఉందని, నేడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయత లేని, అసమర్థమైన కేంద్రీకరణ పరీక్షా నిర్వహణ బాధ్యతలను ఆయా రాష్ట్రాలకు అప్పజెప్పి, విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలన్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని కదిరి రోడ్డులో ధర్నా నిర్వహించారు. లీకేజీ ఘటనపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com